

18వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు 12


# రైతన్నలను కాపాడుకుంటాం

## ఎమ్మెల్యే కెపి వివేకానంద్



దుందిగల్ మేజర్ న్యూస్ : రైతులు సాగు చేసుకునే భూమిలో ప్రభుత్వం బోర్డులు ఏర్పాటు చేయడంపై అధికారులతో చర్చిస్తామని, ఏ ఒక్క రైతు కూడా అన్యాయం జరగకుండా కాపాడుకుంటామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ భరోసానిచ్చారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 453, 454లోని చిన్న చెల్క భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూ ఏర్పాటు చేసిన బోర్డులతో తీవ్ర గందరగోళానికి గురైన రైతులు దుండిగల్ లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం సాగు కోసం నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. 453, 454 సర్వే నెంబర్లలోని రైతులల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా కాపాడుకుంటామని అన్నారు. రైతుల భూములను చట్టపరంగా రక్షించుకుందామని, రైతుల భూముల పరిరక్షణలో రాజకీయాలకతీతంగా పోరాడేందుకు మిగతా 2లో

# రోడ్డుపై ఏరులా పారుతున్న డ్రైనేజీ నీరు

- మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి కూత వేటు దూరంలో తాండవిస్తున్న అపరిశుభ్రత
- డీసీ గారూ...ఇదే నా స్వచ్ఛ సర్వేక్షణ..?



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి కూత వేటు దూరంలో అపరిశుభ్రత తాండవిస్తుంది. మల్కాజిగిరి మారుతీ నగర్ (రాఘవేంద్ర థియేటర్ సమీపం) లో పల్లవి ఆశ్రయ్, అపార్ట్మెంట్స్ ఎదురుగా డ్రైనేజీ నీరు రోడ్లపై ఏరులా పారుతూ అపరిశుభ్రంగా మారిన పట్టించుకునే నాథుడే లేడు. ఇదే మార్గం గుండా అధికారులు తమ పనులు నిమిత్తం అనునిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సమీపంలోనే సినిమా థియేటర్, పాఠశాలలు, దేవాలయాలు ఉండటంతో ఈ ప్రధాన రహా దారిపై మిగతా 2లో

# విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించేందుకు కృషి

- నూతన హాస్పిటల్ నిర్మించాల్సిన అవసరం ఉంది
- సెల్ ఫోన్ టవర్ తొలగించాలని సూచిస్తా
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:విద్యార్థుల అవస్థలను తాను అర్థం చేసుకోగలనని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.సనత్ నగర్ డివిజనులో సోమవారం పర్యటించిన ఆయన రౌండ్ టేబుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా స్కూల్ లో ప్రైమరీ,హై స్కూల్ లకు చెందిన సుమారు 600 మంది వరకు విద్యార్థులు ఉన్నారని,విద్యార్థుల సంఖ్యకు తగినట్లు తరగతి గదులు లేవని స్కూల్ సిబ్బంది,విద్యార్థుల తల్లిదదండ్రులు వివరించారు.సరిపడా తరగతి గదులు లేని మిగతా 2లో

# అభివృద్ధి చేత కాక అక్కసుతోనే విమర్శలు

- జి.వో నెంబర్ 118, ఇసుక లారీల అడ్డాపై మోసం చేసింది సుధీర్‌రెడ్డి
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు అవుతున్నాయి - అభివృద్ధి పనులు సాగుతున్నాయి
- టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ టికెట్ మీద గెలిచి గెలపించిన ప్రజలను, కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన నీతి, నిజాయితీ లేని వ్యక్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అని టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే చేసిన ఆరోపణల నేపథ్యంలో మధు యాష్కి గౌడ్, జిహెచ్ఎమ్‌సి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, స్టాండింగ్ కమిటి మెంబర్ సుజాత నాయక్, వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఆయన వనస్థలిపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నానని, మూసిలో బురద తీస్తానని కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి టీఆర్ఎస్‌లో చేరాడని, మూసి కార్పోరేషన్ చైర్మన్‌గా సుధీర్‌రెడ్డి చేసిందేమి లేదన్నారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరేందుకు డిల్లీలో అధిష్టానం దగ్గర చక్కర్లు కొట్టడం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళ్ల వేళ్ల పడడం చేశాడని ఆరోపించారు. జి.ఓ 118 పేరుతో ప్రజలను మోసం చేసిన చరిత్ర సుధీర్‌రెడ్డిది, అప్పటి ప్రభుత్వానిదన్నారు. అభివృద్ధి చేత కాక హామీలతో ప్రజలను మోసం చేసి అసమర్ధతతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం కోసం తీసుకువచ్చిన జి.ఓ 118 వల్ల సమస్య తీరక, బ్యాంక్ లోన్లు రాక, ఇంటి అనుమతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మిగతా 2లో

# బిఎన్ రెడ్డి నగర్‌లో పడకేసిన పారిశుద్ధ్యం

- కాలనీలలో ఎక్కడ వ్యర్థాలు అక్కడే
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి - సమస్యను పరిష్కరించాలి
- లేదంటే కాలనీ వాసులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- బి.ఆర్.ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మారుతీనగర్ మెయిన్‌రోడ్డులో పారిశుద్య వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో పరిసర కాలనీల వాసులు అవస్తలు పడుతున్నారు. దాదాపు 20 కాలనీల వాసులు ప్రయాణాలు సాగించే ఈ దారి లో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగింపుకు అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. ప్రభుత్వం, అధికారులు ఇకనైనా నిద్రమత్తు వీడి ప్రజల ఆరోగయం పట్ల శ్రద్ద చూపాలని, కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదారాలు, వ్యర్థాలను ఎప్పటకపుడు ఎత్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకునే విధంగా చూడాలని అరవింద్‌రెడ్డిని కోరారు. కాలనీల వాసుల కోరిక మేరకు ఆ ప్రాంతాన్ని అరవింద్‌రెడ్డి సందర్శించి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు కాలనీలకు కూడలి గా ఉన్న ప్రాంతంలోనే చెత్త సమస్యలు ఉండడం బాదాకరమని, కాలనీల వాసులు ఫిర్యాదులు చేసినా కూడా అధికారులు స్పందించకపోవడం హేయమైన చర్య అన్నారు. అధికారులు ఇప్పటికైనా పారిశుద్యంపై దృష్టి సారించి రెండు రోజుల్లో మారుతీనగర్ కాలనీలో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను తొలగించాలని లేని పక్షంలో కాలనీల వాసులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్, ఎఎమ్‌హెచ్ఓ దృష్టి సారించాలని అరవింద్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాన్ని సందర్శించిన వారిలో మారుతీనగర్ కాలనీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, స్నేహమయినగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, సిబిఐ కాలనీ అధ్యక్షులు మువ్వా సతీష్‌చౌదరి, రషీద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించేందుకు కృషి

**మొదటి పేజి తరువాయి :** కారణంగా చెట్ల క్రింద,షెడ్ల క్రింద విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నట్లు తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు అక్కడి నుండే ఫోన్ చేసి రౌండ్ టేబుల్ స్కూల్ లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేని కారణంగా ఆరుబయట పాఠాలు బోధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రౌండ్ టేబుల్ స్కూల్ కు సమీపంలో నిరుపయోగంగా ఉన్న ఈఎస్ఐకి చెందిన స్థలంలో నూతన భవనం నిర్మించి ప్రైమరీ స్కూల్ ను ఇందులో కి మార్చాల్సి ఉంటుందని తెలిపారు.అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడ నుంచి వెళ్లి ఎస్ఆర్టీలో ఉన్న డిస్పెన్సరీని సందర్శించారు.అక్కడ రోగుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరారు.వెంటనే జిహెచ్ఎంసీ కమిషనరుకు ఫోన్ చేశారు. మున్సిపల్ స్థలాన్ని వైద్యారోగ్య శాఖకు కేటాయించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.స్థానికులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ భవన నిర్మాణానికి రూ.1.43కోట్ల రూపాయలు ఇప్పటికే మంజూరు అయ్యాయని చెప్పారు.నూతన హాస్పిటల్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.తద్వారా పేదలకు మరింత మెరుగైన సేవలు ప్రజలను వస్తాయన్నారు. ఎస్ఆర్టీ 707లో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ టవర్ వివాదంపై స్పందిస్తూ దాన్ని తరలించే చర్యలు తీసుకునేలా అధికారులను సూచనలు చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్,ఎంఈఓ హరిచంద్ర,జలమండలి జీఎం హరిశంకర్,జిహెచ్ఎంసీ ఏఎంఓహెచ్ చంద్రశేఖర్ రెడ్డి,సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి,బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,నాయకులు ఖలీల్,సురేశ్ గౌడ్, శేఖర్,ఫాజిల్,జమీర్,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేత కాక అక్కసుతోనే విమర్శలు

**మొదటి పేజి తరువాయి :** ఈ విషయంలో ప్రజలను సుదీర్‌రెడ్డి మోసం చేసింది నిజం కాదా ప్రశ్నించారు. ఇసుక లారీల అడ్డాను టిజిఐఐసి స్థలంలోకి తరలించి ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పిస్థామని లారీ యజమానులకు చెప్పిన సుధీర్‌రెడ్డి ఇపుడు ప్రైవేట్ వారికి ఆ స్థలాన్ని కెటాయించి లారీ యజమానులను మోసం చేశారన్నారు. బిఆర్ఎస్ హాయాంలోనే పార్కింగ్ టెండర్లు పిలవడం, ఆ టెండర్లలో సుధీర్‌రెడ్డికి చెందిన అనుచరుడితో టెండర్ వేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పనులు, శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు పేరు పెట్టకుండా స్వార్ద బుద్దితో పనులు ప్రారంభించిన వ్యక్తం సుధీర్‌రెడ్డి అన్నారు. **మధు యాష్కి పర్యటనలతో ఎమ్మెల్యేకు వణుకు : కార్పోరేటర్లు..** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్ నిత్యం ప్రజల్లో ఉంటు కాలనీల్లో పర్యటిస్తున్నందు వల్ల ఎమ్మెల్యేకు వణుకు పుడుతుందని అందుకే అక్కసుతో విమర్శలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లలో జోనల్ కమీషనర్‌ను పిలిపించి సమస్యల పరిష్కారం కోసం దిశానిర్దేశం చేశారని, వనస్థలిపురం డివిజన్‌లో వరద నీటి సమస్య, రోడ్లు, పార్కుల సమస్యలపై అధికారులతో మాట్లాడి కొన్నింటికి నిధులు మంజూరు చేయించారని వివరించారు. సుధీర్‌రెడ్డి ఆరోగ్యంపై దుష్ప్రచారం చేసే దుర్బుద్ధి బిఆర్ఎస్ నాయకులకే ఉందని, తమ కాంగ్రెస్ నాయకులకు అలాంటి చిన్న మనస్థత్వం ఉండదన్నారు. ఏది ఏమైనా సుధీర్‌రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని తాము కోరుతున్నట్లు కార్పోరేటర్లు తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, బుద్ద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బయటి వ్యక్తులు తమపై దాడికి ప్రయత్నించారంటూ ఆఫ్జల్‌గంజ్ పి.ఎస్.లో ఫిర్యాదు చేసిన మజీద్ ఏ చమన్ కమిటీ ప్రతినిధులు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః మసీదు,ఆఫ్జల్‌గంజ మార్కెట్‌కు ఏలాంటి సంబంధంలేని బయటి వ్యక్తులు తమపై దాడి చేసేందుకు ప్రయత్నించారని,వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మజీద్ ఏ చమన్ కమిటీ సభ్యులు ఆఫ్జల్‌గంజ్ పోలీసులనుకల్సి ఫిర్యాదు చేశారు. మజీద్‌కు తాము కమిటీ ప్రతినిధులమంటూ తమతో గొడవకు దిగి,దాడికి ప్రయత్నించారని,వారిమీద చర్యలు తీసుకోవాలని మజీద్ ఏ చమన్ అధ్యక్షులు యూనిస్ అహ్మద్ పేర్కొన్నారు. త్వరలో రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అవుతున్నందున,ఆఫ్జల్‌గంజ్‌లో ఉన్న మజీద్ ఏ చమన్ మజీద్‌వద్ద పండుగ బ్యానగర్‌లు కట్టడం,పరిశుభ్రం చేస్తుండగా, ఏం.ఏ. మన్నన్,ఎం.కె. నయిముద్దీన్‌లువ కొంత మంది గుండాలను తీసుకువచ్చి, బ్యానర్లను చించివేయడం,తమపై దాడి చేశారని ఆయన ఆరోపించారు. 2023లోనే మజీద్ ఏ చమన్‌కు వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ 11 మందితో కమిటీ సభ్యులను నియమించారని ఆయన గుర్తు చేశారు. పాత కమిటీ సభ్యులు హైకోర్టులో కేసు వేయగా, ఆ కేసు డిస్మిస్ అయిందని,కోర్టుసైతం ఏన్నికలు నిర్వహించుకునేవరకు యూనీస్ అహ్మద్ కమిటీయే కొనసాగుతుందని ఆదేశాలు ఇచ్చిందని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మహా కుంభ మేళ దర్శనం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో జనవరి 13వ తేదీ నుంచి మహా కుంభమేళా, వేద పండితులు, మహా మునులు, నాగసదువులు విచ్చేయడం తో కుంభ మేళ ప్రారంభం అయింది. ఫిబ్రవరి 26వ తేదీన ఈ మహా కుంభమేళా ముగియనుండగా.. 144 సంవత్సరం ఒకసారి వచ్చే మహా కుంభ మేళాలో పుణ్య స్నానాలు ఆచరించి ఆ హరి హారులకు పూజలు ఘంగా నిర్వహించి. ఈ యొక్క ఆద్యాత్మిక మహా కుంభ మేళా పర్వదినములోని త్రివేణి సంగమంలో పవిత్ర జలంతో కళకళలాడుతూ త్రివేణీ సంగమం శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి, యమున, సరస్వతి మతాల నదుల కలయిక దివ్య కాంతి చేసే జలదరలో స్నానాలు ఆచరించి పూర్వజన్మ సుకృఎతంగా భావిస్తున్నాము ఇలాంటి ఎన్నెన్నో జన్మలకు దక్కని అదృఎష్టంగా మాకు అందరికీ మా కుటుంబంతో పాల్గొనడం మా అదృఎష్టంగా దైవ అనుగ్రహం భావిస్తున్నాము అని బిజెపి జిల్లా మహిళా మోర్చ మాజీ అధ్యక్షులు, దిశా కమిటీ మెంబర్ కొల్లోల సుజాత మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభ మేళ లో పాల్గొన్న శివ కుమార్ చిట్ల తన తోటి గౌరవ మీడియా మిత్రులకు, మాకు కలిగిన శ్రీ దేవీ దేవతలు, శ్రీహరి మహాదేవులు అనుగ్రహాన్ని, కృఎప, పుణ్యం వారు కూడా భాగస్వాములే అని అన్నారు.అని తదుపరి శ్రీ భాల రాముడు అయ్యోధ్య మరియు కాశీ క్షేత్రంలో శ్రీ విశ్వేషురిన్ని దర్శించుకోవడం పుణ్యప్రదంగా భావిస్తున్నాము. అని దేశ విదేశాలనుండి అధ్యాత్మిక పుణ్య క్షేత్రాలను దర్శించుకునే భాగ్యం వారికూడ దక్కింది అన్నారు.

# రోడ్డుపై ఏరులా పారుతున్న డ్రైనేజీ నీరు


**మొదటి పేజి తరువాయి :** జనసంచారం అధికంగా ఉంటుంది. ఇక్కడ మెయిన్ రోడ్ పై డ్రైనేజీ నీరు ఏరులై పారుతుండటంతో పాదచారులు ఇబ్బందు లు పడుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, దేవాలయాలకు వెళ్ళే భక్తులు మురుగు నీటిలో నడుచుకుంటూ వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతే కాకుండా వేగంగా వెళుతున్న వాహనాలు వల్ల మురుగు నీరు చింది పాదచారులపై పడుతుంది. ముఖ్యంగా దేవాలయాలకు వెళ్ళే భక్తులు అసౌకర్యానికి గురవుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ దుకాణాల ఎదుటే మురుగు నీరు చేరుతుండటంతో భరించలేని దుర్వాసనతో ఇక్కడ ఉండలేక పోతున్నామని, అపరిశుభ్రత కారణంగా కస్టమర్లకు అసౌకర్యంగా మారి రావడం లేదని స్థానిక వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారు లు స్పందించి ఈ సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని స్థానికులు, పాదచారులు కోరుతున్నారు.

# రైతన్నలను కాపాడుకుంటాం

**మొదటి పేజి తరువాయి :**

తాను సిద్ధమన్నారు. తదనంతరం మాజీ కౌన్సిలర్లు, రైతులతో కలిసి దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే తహసి ల్దార్ తో సమస్య తీవ్రతపై చర్చించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వం దృఎష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మార్వో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృఎష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృఎష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృఎష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, నాయకులు వీరాస్వామి, కె.వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో పరంపర స్వీట్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పరంపర స్వీట్ షాప్ ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వెంగల్ రావు, నీలం రవీందర్ ముదిరాజ్, పరంపర స్వీట్ షాప్ అధినేత సుప్రజ ప్రవీణ్ , నాయకులు మిరియాల రాఘవరావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువ క్రికెటర్లకు గొప్ప ప్రేరణ -క్రికెటర్ బెంజమిన్ డబ్బేటా



అమీర్ పేట,మేజర్ న్యూస్:పాకిస్థాన్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో విరాట్ కోహ్లీ ప్రదర్శన యువ క్రికెటర్లకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని హైదరాబాద్ క్లబ్ క్రికెటర్ బెంజమిన్ డబ్బేటా అన్నారు.మ్యాచ్ విషయమై స్పందిస్తూ పాకిస్తాన్పై జరిగిన మ్యాచ్లో భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ అద్భుతమైన శతకం సాధించి మరోసారి తన ప్రతిభను ప్రదర్శించారన్నారు.అతని ఇన్నింగ్స్ క్రీడా నైపుణ్యం,కష్టసాధ్య ధైర్యం, ఒత్తిడిలోనూ మేలైన ఆటతీరుతో జట్టు విజయానికి అద్భుతమైన బాట వేసిందని కొనియాడారు.ఒత్తిడిలో ఎలా బ్యాటింగ్ చేయాలో యువ క్రికెటర్లకు ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తుందని స్పష్టం చేశారు.కోహ్లీ ఈ ఇన్నింగ్స్లో తన క్లాసిక్ షాట్లు, సమర్థమైన దూకుడు,ప్రశాంతతతో భారత క్రికెట్కు మరొక గొప్ప జయాన్ని అందించారని తెలిపారు.

## హనుమత్ వైభవ వేడుకలకు ఆహ్వానం, వేద ఆశీర్వచనం



మధురానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న మాఘమాస హనుమత్ వైభవ ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి నిర్వహిస్తున్న లక్ష కదలి ఫల (అరటి పండ్ల) విశేష అర్చన కార్యక్రమంలో పాల్గొనాలని సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డిని ఆహ్వానించి, వేద ఆశీర్వచనం పలుకుతున్న ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి. వెంగళరావునగర్, మేజర్న్యూస్:

## ఆధ్యాత్మిక గ్రంథం 'త్రిగుణ' ఆవిష్కరణ...



ముసీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః 'త్రిగుణ' గ్రంథావిష్కరణ జరిగింది.భీమా శ్రీనివాసరావు ఈ గ్రంథాన్ని రచించారు.రచయిత తల్లిదండ్రులు– భీమారాంబాబు, ఖాదరమ్మలకు పుస్తకాన్ని అంకితమిచ్చారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్(ముఖ్యఅతిథి), రామకృష్ణ చంద్ర మౌళి( ప్రముఖ కవి,విశ్లేషకులు, ఆధ్యాత్మికవేత్త)హాజరయ్యారు.ఏది వాస్తవం, ఏది మాయ అనేది తెలుసుకునేందుకు త్రిగుణ పుస్తకం తెల్పుతుందని టి.గౌరీశంకర్ పేర్కొన్నారు. లౌకికంగా ఉంటూనే పారమార్థికంగా మోక్షం సాధించేందుకు భగవద్గీత సందేశం ఉన్నట్లుగా ఆధునిక ప్రపంచానికి నగర జీవికి 'త్రిగుణ' ఆధ్యాత్మిక తత్వాన్ని పరిచయం చేస్తుందన్నారు.రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ –రచయిత శ్రీనివాసరావు ఈ పుస్తకాన్ని రచించారని ,భగవద్గీతలోని సారామే ఈ పుస్తకంలో ఉన్నదని రామకృష్ణ చంద్రమౌళి పేర్కొన్నారు. డా.బి.జయరాములు, డా.రాధాకుసుమ, దూతరామకోటేశ్వరరావు డా.రవీంద్రబాబు అరవా తదితరులతో పాటు 18మంది కవులు, కవయిత్రులు పాల్గొని కవితాగానం చేసారు. భీమా శ్రీనివాసరావు త్రిగుణ –పుస్తకాన్ని రచించారు. ఈ వేడుకనుభీమా శ్రీనివాసరావుభీమా లీల, నిఖిల్ నిర్వహించారు. రామదాసు సాహితీ కళాసేవాసంస్థ/సాహితీక్షేత్రం ఆధ్వర్యంలో చందానగర్లో నిర్వహించారు.ఈమేరకు రచయిత ఈ వివరాలను ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.రామకృష్ణచంద్రమౌళిని ఈ కార్యక్రమంలో ఆత్మీయంగా సత్కరించారు.

## మందకృష్ణ ఎవరి పక్షమో చెప్పాలి : తెలంగాణ మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : 30 ఏళ్ల మాదిగల సుదీర్ఘ కలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీని వదిలి, ఆర్ఎస్ఎస్, బిజెపిలు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్న మందకృష్ణ మాదిగ ఎవరు పక్షమో చెప్పాలని తెలంగాణ మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. సోమ వారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాదిగ జేఏసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. మాదిగల కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ వెంటే తాము ఉంటామని వెల్లడించారు. కమిషన్, సబ్ కమిటీల వివరాల మేరకే మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ లభించిందని, దీనికి మందకృష్ణ అడ్డు పడవద్దు అని హితోపదేశం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం వర్గీకరణ 5 నెలల ఆలస్యానికే, లక్ష డప్పుల నిరసనకు మందకృష్ణ పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కానీ అసెంబ్లీలో ఇచ్చిన మాట మేరకు వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమిచ్చి రుణం తీర్చుకుంటాడని ప్రశ్నించారు. లక్ష డబ్బులు వాయిదా వేయలేదని చెబుతున్న మందకృష్ణ , కార్యక్రమాన్ని నిర్వహిస్తే అదే రోజు తాము సూటు, బూటు కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. మార్చి మొదటి వారంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుకు చట్టరూపం ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. దీన్ని తట్టుకోలేని మందకృష్ణ వర్గీకరణ గ్రూపుల పంచాయతీ తేల్చాలని కిరికిరి పెట్టడం తగదని ఆయన అన్నారు. 27న జరిగే పట్టభ ద్రులు టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మందకృష్ణ మాదిగ ఎవరికి మద్దతి స్తాడో ప్రకటించాలని డిమాండ్ చేశారు. తాము మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకే మాదిగ జేఏసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని పిడమర్తి రవి ప్రకటించారు. ఈ సమావేశంలో రాపోలు రాములు మాదిగ, బచ్చలకూర బాలరాజు మాదిగ, కనకం వంశీ మాదిగ , నరసింహారావు మాదిగ, జెర్రిపోతుల సాయి మాదిగ, బోరెల్లి సురేష్ మాదిగ, మీసాల మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజుల మహాసభలను విజయవంతం చేయండి ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక ( ఎన్ఏపియం) 30 వ వార్షికోత్సవం సందర్భంగా 4 రోజుల మహాసభలు నిర్వహిస్తున్నామని ఎన్ఏపీఎం నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వారు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పౌరహక్కుల నేత, ప్రొఫెసర్ హరగోపాల్, పి ఓ డబ్ల్యు నేత సంధ్య మాట్లాడారు. ప్రజల సమీకరణలో సామాజిక ఉద్యమాల పాత్ర ముఖ్యమైనది అన్నారు. 75 ఏళ్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, న్యాయం, పర్యావరణ పరిరక్షణ లోతైన చర్చ జరగాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరో గ్యారంటీని అమలు చేయడంలో విఫల మైందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎ%శ్రీ%స్ , సమైక్య విధానాలకు స్వస్తిఫలకాలని అన్నారు. రాజ్యాంగ పాలన సాగిస్తామని చెప్పిన కాంగ్రెస్, ప్రస్తుతం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తామన్న అందాల పోటీలను వ్యతిరేకిస్తున్నామని ఎన్ఏపీఎం నేతలు వెల్లడించారు. ఈ సందర్భంగా మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. వచ్చేనెల 1 నుంచి 4 తేదీలలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే సభలకు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిర్వాహ కమిటీ సభ్యులు విస్సా కిరణ్ కుమార్, మీరా సంఘమిత్ర, ఖలీదా పర్వీన్, సిస్టర్ లిస్సి జోసెఫ్, శంకర్, వెంకటస్వామి, ఫలియా భేగం తదితరులు పాల్గొన్నారు.

## 26న సోమనాథ క్షేత్రంలో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

### అఖండ మహా మృత్యుంజయ యాగము – ప్రసాద వితరణ

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో ఈనెల 26న మహా శివ రాత్రి వేడుకలు వైభివంగా నిర్వహిస్తున్నట్లు క్షత్రం ప్రతినిధులు కౌశిక్ మహర్షి, రఘురాములు, సంజీవయ్యలు తెలిపారు. ఈనెల 26 వ తేదీ న క్షేత్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగా మహా శివ రాత్రి వేడుకలలో భాగంగా యజ్ఞ – యాగాలు జరుగుతాయని, ప్రధానంగా అఖండ మహా మృత్యుంజయ యాగము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం ప్రసాద వితరణ కార్యక్రమం, రాత్రి మహా న్యాస పూర్వక శత ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమాలు అంగరంగ వైభవగా జరుగతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా దేవుని ఆశీర్వచనములు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

# దేవరుప్పల ఆంజనేయులుకు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్పేట్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పల ఆంజనేయులు పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్గనైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ... స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అని పాటలో ఉన్న కమ్మదనం నిజ జీవితంలో జరుగుతున్నప్పుడు ఆ ఆనందానికి హద్దులు ఉండవు. మంచి స్నేహితులు ఉంటే అన్నీ ఉన్నట్లే అంటూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు స్నేహితుల మధ్య జరిగినందుకు ఆంజనేయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమనికి పద్మ పాండురంగం,, , దేవరుప్పల కుమార్, గంగాధర్ , మల్లేష్ గౌడ్, హంశరామ్, ఆర్టీసీ రాములు, గడ్డమీది సత్యానారాయణ, పూజారి సోమయ్య గౌడ్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు..




IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No. 727 of 2025
Between:
Michael Daniel Ovelz,
S/o Sri Jaya Prakash…PLAINTIFF
AND
1) The Deputy Collector cum ULC Officer Balanagar Mandal, Ranga Reddy District
(Now Kukatpally Mandal, Medchal Malkajgiri District)
2) All Concerned … Defendants
TO
All concerned DEFENDANT No. 2

Whereas, the Plaintiff has filed the above referred suit to declare the plaintiff has the legal heir of Late Miss Winnie Thomas. Who is died on 18.06.2016. The suit is coming up for any objections in respect of claim of the plaintiff by any person/s. The suit is posted on 21.03.2025 for your appearance at 10.30 Am before this Hon'ble Court, either in person or through an Advocate duly instructed for raising any objections, failing which the matter will be decided on merits, by setting you ex-parte.
Take notice that in case of default the suit will be heard and determined ex-parte.

//By order of the Hon'ble Court //
M.Srinivas
COUNSEL FOR PLAINTIFF
Flat No. 501, 5th Floor, Maturi Bhavan, H.No. 3-4-764 & 499/4,
Barkatpura, Hyderabad - 500 027



IN THE COURT OF HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CCC: AT SECUNDERABAD
O.S.NO. 115 OF 2025
Between:
Smt. Woopalanchi Vijaya Lakshmi & others ....Plaintiffs
And
The Mandal Revenue Officer, Marredpally & others ...Defendants
To
All concerned,

Please take notice that in the above suit filed by the Plaintiffs against the Defendants seeking a relief to declare that the Plaintiff No.1 Smt. Woopalanchi Vijaya Lakshmi is the wife, Plaintiff Nos.2 to 5 Sri. Woopalanchi Shiva Kumar, Sri. Woopalanchi Bhaskar Rao, Sri. Praveen Kumar Woopalanchi, Sri. Woopalanchi Sreekanth are the sons and Plaintiff No.6 Smt. Mittapally Kavitha is the daughter who are the only legal heirs and representatives of the deceased Late Sri. Woopalanchi Sreenivas Rao who died on 15/12/2024 for legal status only and the same stands posted to 06/03/2025 at 10:30 AM for appearance. If any person/ s have any kind of objection whatsoever may appear on the said date. In default of your appearance either in person or through your counsel the matter, will be heard and decided exparte.

( By order of the court )
R.K.Sudhir Kumar, Advocate
42, West Marredpally,
Secunderabad-500026,
Ph: 040-27800671.



IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B. NAGAR
S.O.P. No. 5 OF 2025
BETWEEN:
BEKKEM MUKTHA, D/o. Late Bekkem Prahalad, ... Petitioner
AND
HDFC Bank, Gaddiannaram Branch, Rep by its Branch Manage i.e., B. Bala Krishna Reddy and Another ... Respondent
ALL CONCERNED

The above-named Petitioner has filed Success Original Petition for declaration being Legal heirs of late Bekkem Mahalaxmi @ Mahalakshmi (deceased) is Permitting the HDFC Bank Locker Operations, held a savings bank account (A/c No. 50100050928214) and a locker (Locker No. 37, Medium) in HDFC Bank, Gaddiannaram Branch, Saroor Nagar, Ranga Reddy District, which is posted on 25-03-2025 for appearance. If any person or persons having any objection or claim may appear through person or with pleader with relevant documents if any before the above court at 10:30 A.M. on 25-03-2025 or else the matter will be decided exparty.

// By order of the court //
Sd/- (M.ANILKUMAR) Advocate
H.No.2-237/ 1, Plot No. 111,
Opp.Samrat cold Storage, Shiva Shankar Colony,Kuntloor, Hayath Nagar, R.R.Dist-501505.
Mob:- 9949467233.

# ప్రభుత్వ పాఠశాలలో బాలలకు కూచిపూడి నృత్య కార్యశాల!

## నృత్య గురువు ఆకునూరి పవిత్ర



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్‌: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాచుపల్లిలో బాలలకు కూచిపూడి కార్యశాల నిర్వహించారు. మండల విద్యాధికారి,ప్రధానోపాధ్యాయులు ఎంవీవీ రామకృష్ణ సమక్షంలో ఈ క్లాస్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'కూచిపూడి నృత్యం' నేర్పించాలని, కళల పట్ల అవగాహన,వాటి ఆవశ్యకత గురించి తెలియజేస్తూ వారికి మంచి నృత్య అవకాశాలు కల్పించి ముందుకు తీసుకెళ్ళాలనే సంకల్పంతో యువ నృత్య కారిణి ఆకునూరి పవిత్ర ఈ కార్యశాలను నిర్వహిస్తున్నారు. శిక్షణలో ప్రతిభ చూపిన వారికి అవకాశాలను కల్పిస్తామన్నారు. పాఠశాల ఫ్యాకల్టీ కవిత సహకారంతో కార్యశాల నిర్వహణకు అవకాశం రావడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేసారు. ప్రధానోపాధ్యాయులు ఎంవీవీ రామకృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి పవిత్ర కృతజ్ఞతలు తెలిపారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆకునూరి పవిత్ర కూచిపూడి నృత్యంలో మాస్టర్ డిగ్రీ పూర్తిచేసింది.దూరదర్శన్ 'బీ'గ్రేడ్ ఆర్టిస్టు.బాల్యంనుండే నృత్యంలో శిక్షణ తీసుకుంది పవిత్ర. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, వివిధ రాష్ట్రాల్లోనూ, జాతీయ అంతర్జాతీయ నృత్యసంబరాల్లో పాల్గొని తన ప్రతిభ చాటారు పవిత్ర. సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ఆర్థికంగా అవకాశాలు లేని బాలలకు, దివ్యాంగులకు కూచిపూడి, ఇతర సంప్రదాయ నృత్యాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు పవిత్ర. వివిధ నృత్యపోటీల్లో, వేదికల్లో పాల్గొన్న పవిత్ర ఎన్నో అవార్డులను, మెమెంటోలను, బిరుదులను పొందడం విశేషం. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి బహుమతులను కైవసం చేసుకున్న పవిత్ర తమ పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఎంవీవీరామకృష్ణ, ఫ్యాకల్టి కవిత, టీచర్లు, విద్యార్థులు పవిత్రకు కృతజ్ఞతలు తెలిపారు!

## ప్రజావాణిలో ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు : డీసీ రాజు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి తమకు అందిన ఫిర్యాదులు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటిటామని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ రాజు తెలిపారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆ యన మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 10 ఫిర్యాదు లను స్వీకరించామని చెప్పారు. ఇందులో టౌన్ ప్లానింగ్ - 3, ఇంజనీ రింగ్ - 2,శానిటరీ- 3, ఎలక్ట్రికల్ -1, ట్యాక్స్ విభాగం- 1 ఫిర్యాదులు అందాయని వాటిని పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులకు డీసీ రాజు ఆదేశి ంచా రు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుల్తాన్‌బజార్ ఆర్య సమాజ్ ఎదురుగానున్న శిథిలావస్థకు చేరి

# కూలిపోయిన మట్టి కుప్పలవల్ల వాహనాదారుల ఇబ్బందులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: సుల్తాన్‌బజార్ ఆర్యసమాజ్ ఏదురుగానున్న ప్రధాన రోడ్డులో ఓ పురాతన భవనం శిథిలావస్థకుచేరి,కుప్పకూలిపోయి, వాటి మట్టి ఇరుకైన సుమారు సగం రోడ్డువరకు మట్టి కుప్పలు ఉండడంతో ఈ రోడ్డు గుండా రాకపోకలు కొనసాగించేవారు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఈ పురాతన భవనం కూలిపోయి కొన్ని ఏళ్ళు గడుస్తున్న, కుప్పకూలిన శిథిలావస్థ భవనంనుంచి ఫుట్‌పాత్ రోడ్డుమీదకు మట్టి కుప్పలు రోడ్డుమీదికి రావడంతో గత మూడేళ్ళనుంచి ఈ ప్రధాన రోడ్డు మార్గంలో వాహనదారులు రాకపోకలు కొనసాగించడంలో పదరానిపాట్లు పడుతున్నారు. దీనికితోడు ఇటీవలే, ఈ ప్రధాన రోడ్డుకు ఓవైపు జలమండలివారు వాటర్ పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతు పనులు చేసేందుకు ఏకంగా ఈ ప్రధాన రోడ్డులోనే మూడు,నాలుగు చోట్ల పెద్ద విస్తీర్ణంలో గుంతలను తవ్వడంతో, ఈ మార్గంలో రాకపోకలు మరింత ఇబ్బందికరంగా మారింది. గత రెండున్నర ఏళ్ళ క్రితమే స్థానికంగా ఉన్న ప్రముఖ వ్యక్తి బల్దియా అధికారులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసిన, సంబంధిత అధికారులు తమకేమిపట్టనట్లుగా వ్యవహరించారనే విమర్శలు స్థానికంగా వినవస్తున్నాయి. ప్రధానంగా ఉదయం,సాయంత్రం స్కూల్‌కు వెళ్ళేటపుడు,వచ్చేటపుడు,వాహనాలతో రద్దీగా ఉండడంతో, నిత్యం ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. అసలే ఇరుకైన ప్రధాన రోడ్డు....దీనికితోడు ఓవైపు రోడ్డున శిథిలావస్థకు చేరిన భవనం మట్టికుప్పలు,మరోవైపు....జల మండలి అధికారులు తవ్విన గుంతలు ఈ బస్తీవాసులకు నిత్యం తీవ్ర శాపంగా మారింది. ఇప్పటికైనా బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు, జల మండలి అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ఇరుకుగానున్న ప్రధాన రోడ్డులో నెలకున్న సమస్యను సత్వరమే పరిష్కరించి, ఈ ప్రధాన రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఫ్రీ వాతావరణాన్ని నెలకొల్పేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విన్నవించుకుంటున్నారు.



# బిజెపి కార్యదర్శి నూతన గృహప్రవేశం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పటాన్ చేరు లోని గౌతంనగర్ బిజెపి పార్టీ కార్యదర్శి వడ్ల నరేష్ నూతనంగా నిర్మించిన నూతన గృహహ ప్రవేశ కార్యక్రమానికి పలు నాయకులూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శాలువతో వడ్ల అశ్విని నరేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి బీజేపీ పటాన్చెరు 113వ డివిజన్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్ మరియు హైదరాబాద్ పెన్సిల్ ఆర్టిస్ట్ కార్తీక్ ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులతో సహా శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొన్నారు

# ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ ఇతర సమస్యలపై టి.జి.ఓ. కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాన గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం కార్యవర్గ సమావేశం శనివారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆడిటోరియ లో జరిగింది. ఈ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సమావేశంలో టి.జి.ఓ. కేంద్ర సంఘం కార్యవర్గం,33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు, సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష,కార్యదర్శులతోపాటు టిజిఓ 106 శాఖల ఫోరమ్స్ అధ్యక్ష,కార్యదర్శులు,మహిళా విభాగం కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్,డి.ఏ.లు,హెల్త్ కార్డులు,పి.ఆర్.సి. తదితర పలు ముఖ్యమైన విషయాలపై విస్తృతమైన చర్చ జరిగి,అనంతరం పలు తీర్మానాలను సమావేశం ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సమావేశంలో అసోసియేట్ ప్రెసిడెంట్ బి. శ్యామ్,కోశాధికారి ఎం. ఉపేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు ఏ. జగన్మోహన్‌రావు,బి. సహదేవ్,ఎం.రామకృష్ణ గౌడ్, ఎస్.నరహరిరావు, ప్రొ. మల్లేశం, మహిళా ప్రతినిధులు దీపారెడ్డి,ఎ.పరమేశ్వర్‌రెడ్డి ,శిరీషా,కె.శ్రీనివాస్‌రెడ్డి,డా. టి. హరికృష్ణ,పి.శ్రీధర్,సుజాత, కె.కిరణ్‌కు మార్,వి. సురేష్, అస్నాల శ్రీనివాస్,సంతోష్‌కుమార్, శ్రీనివాస్‌మూర్తి, ప్రసాద్,కిరణ్మయి,కోటాజీ, రాజేష్‌కుమార్, బట్టు గోపి,గంపా శ్రీనివాస్,పి. యాదగిరి, పూనమ్,నవీన్ జ్యోతి, మోహియుద్దీన్, బక్క శ్రీనివాస్ ,రఘురాం,టి.లక్ష్మణ్ గౌడ్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు,వివిధ డిపార్టుమెంట్ల ఫోరమ్స్ అధ్యక్ష,కార్య దర్శులు ,మహిళా విభాగం కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావునగర్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి ఆలయంలో

## రేపు"మహా శివరాత్రి" మహోత్సవం

## ఆది దంపతుల కళ్యాణ వేడుకలు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్‌లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం "మహా శివరాత్రి" వేడుకలు ఘనంగా చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో భాగంగా ఉదయం 4:30 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 7 గంటల నుండి రుద్రాభిషేకములు, విశేష అర్చనలు, పూజలు జరుగుతాయని వారు పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విశేష అర్చనలు, అభిషేకాలు, పూజలు ఉంటాయని, రాత్రి 7 గంటలకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము, 9 గంటల నుండి నంది వాహన సేవ (ఊరేగింపు), రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలములో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము తదుపరి బిల్వార్చన జరుగుతుందని వివరించారు. భక్తులు ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# ఆర్‌కె నగర్‌లో రూ 52 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నానని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. సోమవారం ఆర్ కె నగర్ స్ట్రీట్ నెంబర్ 3 లో రూ 52 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ.. దశల వారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, తాగు నీరు, వాడుక నీరు విద్యుత్ తదితర సౌకర్యాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నానని ఆయన చెప్పారు. ప్రజల సమస్యలను జీహెచ్ఎం సీ సమావేశంలో మేయర్ ,అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి ,కోట్లాడి నిధులు తీసుకుని వచ్చి సదుపాయాలు కల్పిస్తున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు.కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శివానంద్, మధు, రాంబాబు, హరీష్, డిపెందర్ సింగి, జయంతి, సందీప్, మురళి కృష, ఏఈ నవీన్, మహేష్, రమేష్, జైశ్రీరామ్ వేణు, నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- సాట్ చైర్మన్ శివసేనారెడ్డి వెల్లడి
- ఘనంగా మహిళా పెన్షనర్స్ ఉద్యోగుల క్రీడల ప్రారంభం
- పెన్షనర్ల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుంది
- చైర్మన్ బండ్రు శోభారాణి వెల్లడి






హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ గవర్నమెంట్ ఉమెన్ పెన్షనర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలోని యోగా హాల్ ప్రాంగణంలో సోమవారం పలు రకాల క్రీడలను నిర్వహించారు. ఫోరం చైర్మన్ ఆర్ ఉమాదేవి రెడ్డి, కన్వీనర్ నాగమాంబ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడలకు తెలంగాణ రాష్ట్ర సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, తెలంగాణ ఉమెన్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణిలు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రానికి సేవ చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమంగా కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఆటలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని చెప్పారు. క్రీడలను ఏర్పాటు చేసిన ఫోరం సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఫోరమ్ అధ్యక్షురాలు ఉమాదేవి రెడ్డి మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులు హెల్త్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు దాదాపు 2,80,000 మంది ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు హెల్త్ కార్డ్స్, ఇతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా పాత్ర పోషిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, ఫాస్ట్ వాక్ వంటి క్రీడలను ప్రారంభించి వారితో ఆడి ఆనందించారు. వీటితోపాటు పాటలు, నృత్యాలతో ఆనందాన్ని పంచుకున్నారు. రోజంతా ఆరోగ్య బాధలను మరిచి, ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. అక్కడే భోజనాలు, స్నాక్స్, టి బిస్కెట్స్ వంటి వాటిని ఏర్పాటు చేసుకొని ఎంతో ఉత్సాహంగా క్రీడలను విజయవంతంగా ముగించారు. పోటీలలో గెలుపొందిన వారికి మహిళా దినోత్సవం రోజున పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో బహుమతుల ప్రధానోత్సవం చేయనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ ధనలక్ష్మి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫా, ఆల్ ఇండియా గౌట్ పెన్షనర్స్ జనరల్ సెక్రెటరీ సుధాకర్, రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్ రాజేందర్ బాబు, సాయి రెడ్డి, సంజీవయ్య, ప్రసాద్, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

# నిరుపేద బాలికలకు విద్యను అందించడమే లక్ష్యంగా : టచ్ఎలైఫ్ ఫౌండేషన్ ఎడ్యుకేషన్ క్యాంప్ నిర్వహణ



హైదరాబాద్, మేజర్ న్యూస్:నిరుపేద బాలికల, విద్య, అభ్యున్నతికి లాభాపేక్షలేని సంస్థ టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్. ఆచార్య, వేదకుమార్ మణికొండ. హైదరాబాద్ / మేజర్ న్యూస్ : అబ్దుల్ కలామ్, ధీరుబాయ్ అంబాని లను నేటి విద్యార్థినీ, విద్యార్థులు స్ఫూర్తి గా తీసుకోవాలని ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్, ప్యాట్రన్, చీఫ్ ఆచార్య, వేదకుమార్ పిలుపు నిచ్చారు. ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో, ఎడ్యుకేషన్ క్యాంప్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేదకుమార్ మణికొండ, గౌరవ అతిథిగా, బ్రిగేడియర్ ఇందర్ సేథీ హాజరై యువతనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు.

వేదకుమార్ తన ఉత్తేజవంతమైన ప్రసంగంతో బాలికలను ప్రోత్సహించారు., వారు ఎప్పుడూ ఆత్మ న్యూనత చెందకూడదని, తమ సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. కఠోర శ్రమ, అంకితభావంతో తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ధీరూభాయ్ అంబానీల విజయగాథలను పంచుకున్నారు. టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అమ్మాయిలు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.బ్రిగేడియర్ ఇందర్ సేథీ మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్త మమైన విద్యకోసం శ్రమించాలన్నారు.తమ విజయ సామర్థ్యాలను నిర్దేశించుకోవాలన్నారు.

2014లో రీనా హిందోచా, విభూతి జైన్ టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ స్థాపించారని, హైదరాబాద్ లోని నిరుపేద బాలికల విద్య, వారి అభ్యున్నతి కోసం దశాబ్దకాలంగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, కెరీర్ కౌన్సిలింగ్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, నాయకత్వ లక్షణాలు, శిక్షణ, స్కూల్ వర్క్ షాప్స్ విద్యార్థులకు అందించడం ద్వారా స్కాలర్ షిప్ లతో పాటు బాలికలు అభివృద్ధి చెందడానికి, సమగ్ర మద్దతు వ్యవస్థను కల్పిస్తూందని, వారు వెల్లడించారు.ఈ ఏడాది ఎడ్యుకేషన్ క్యాంప్ లో 300 మందికి పైగా నిరుపేద బాలికలు పాల్గొని విద్య, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించామన్నారు. హైదరాబాద్ లోని ప్రఖ్యాత విద్యాసంస్థలకు చెందిన 50కి పైగా వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించారని, స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాల ద్వారా, టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ అనేక మంది ప్రతిభావంతులైన యువతుల జీవితాలను మార్చిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి సంస్థ సహాయ పడుతుందని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా వారిని సన్నద్ధం చేయడంలో మరో ముందడుగు ఈ ఎడ్యుకేషన్ క్యాంప్. విద్యలో ఆర్థిక సహాయం అందిస్తూ, అవసరమైన నిరుపేద బాలికల విద్యకోసం శ్రమిస్తూ, ఆయా సంస్థలను భాగస్వామ్యం చేయడంలో, కీలక పాత్ర పోషించిన మణికొండ సురేష్ కుమార్ సేవలు ప్రశంసనీయమన్నారు.సందెబోయిన అభిషేక్ యాదవ్, సర్ఫరాజ్, నందు, చంద్రేష్, సాయిచైతన్య తదితరులు పాల్గొన్నారు.టచ్ ఏ ఫౌండేషన్ నుండి రాణి పాల్గొన్నారు.

# బీసీ పారిశ్రామికవేత్తలను ఏకతాటిపైకి తెస్తాం ..

- బీసీ పొలిటికల్ జెఎసి పారిశ్రామిక విభాగం ఏర్పాటు
- రాష్ట్ర అధ్యక్షునిగా దామోదర చారి నియామకం
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బీసీ పారిశ్రామికవేత్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పారిశ్రామిక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు జేఏసీ స్టేట్ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు.సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ పారిశ్రామిక విభాగానికి దామోదర చారిని రాష్ట్ర అధ్యక్షుడుగా ప్రకటిస్తూ ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... బీసీలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఈ విభాగం పని చేస్తుందన్నారు. ఎస్సి , ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న రాయితీలు, రిజర్వేషన్లు బీసీ పారిశ్రామికవేత్తలకు కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. బీసీ పారిశ్రామిక వేత్తలు బీసీ యువ తకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాచాల కోరారు.ఈ సమావేశంలో కాప్రా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు యాదయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, జాయింట్ సెక్రటరీ హీరాలల్, సభ్యులు బలు,కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :26బుధవారము మహా శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతుల కల్పనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ ఈవో ఎన్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో నెలకొన్న శివాలయములలో ఉ.6.00 గం.ల నుండి ప్రత్యేక రుద్రాభిషేకములు, అర్చనలు, ఉ.8.00 గం.లకు రుద్ర హెూమము, సా. 7.00 గం.లకు పల్లకి సేవ, రాత్రి 10.30 ని.లకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, 12.00 గం.లకు లింగోద్భవ కాల ప్రత్యేక అభిషేకము, రా.1.30 ని.లకు శ్రీ శివ పార్వతుల కళ్యాణోత్సవము నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆలయమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థము తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ ఆదేశముల మేరకు భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కొరకు చలువ పందిర్లు వేయడం జరిగిందని పేర్కొన్నారు.భక్తులు సజావుగా దర్శనములు, అభిషేకములు నిర్వహించుకొనుటకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు, మంచి నీరు, మజ్జిగ, పండ్లు, ఉచిత ప్రసాదము వితరణకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసే భక్తుల నియంత్రణ కోసం అదనపు బందోబస్తు కల్పించాలని ట్రాఫిక్ పోలీసు శాఖ వారికి మరియు ఆలయ పరిసరముల పరిశుభ్రత నిమిత్తము జి.హెచ్.ఎం.సి. అధికారులకు లేఖలు వ్రాయడం జరిగినదన్నారు.

# మధురానగర్‌లో 24 గంటల అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

### నేడు లక్ష కదళీ ఫల అర్చన







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ హెచ్-బ్లాకులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సోమవారం 24 గంటలపాటు అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. ఆలయంలో మూడు రోజుల పాటు కొనసాగుతున్న మాఘమాస హనుమత్ వైభవ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం ఈ కార్యక్రమాన్ని ఉదయం 7 గంటలకు ప్రారంభించారు. మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ విధంగా అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం కొనసాగనుండగా, భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు. స్వామి వారి అద్భుత కావ్యాన్ని తనివి తీరా ఆస్వాదిస్తూ ఆయన కృపకు పాత్రులవుతున్నారు. ఈ సమయంలో ఇక్కడ ఇంత నిష్టతో కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని హనుమత్ స్వామి వారు స్వయంగా తమతోపాటు ఉండి ఈ పారాయణ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారనే భావన తమలో కలుగుతోందని ఈ సందర్భంగా పలువురు భక్తులు పేర్కొనడం విశేషం. ఇక మంగళవారం ఉదయం 7:30 గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుండి లక్ష కదలి ఫల (అరటి పండ్ల) అర్చన విశేషముగా జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, తిరిగి సాయంత్రం 6:30 గంటలకు స్వామి వారి తిరువీధి ఉత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, తోటకూర వెంకటరమణ తెలిపారు.

## సమాజంలో మేము సైతం అంటూ ఉస్మానియా ఆసుపత్రిలో

# శ్రమదానం చేసిన విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: అది తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ధర్మాసుపత్రిగా పేరుగాంచిన ప్రభుత్వ ఆసుపత్రి. అక్కడి ఆసుపత్రికి నిత్యం ఆవుట్ పేషంట్,ఇన్ పేషంట్‌తోపాటు పేషంట్ సంబంధితులుకల్పి ప్రతి రోజు సుమారు రెండు వేల వరకు రోగులు,వారి సంబంధితులు వస్తుంటారు. దీంతో ఇక్కడి ఆసుపత్రి పరిసరాలు కాస్త గాడితప్పుతుంటాయి. దీనివల్ల రోగులు,వారి సంబంధితులు కూడ ఇక్కడ ఉండాలంటే కాస్త వెనుకడుగు వేస్తుంటారు. అందుకే విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు వారంలో లభించే వీకెండ్ రోజులో సమాజానికి ఉపయోగపడేందుకుగాను శ్రమదానం ద్వారా తగిన పనులు చేసేందుకు నడుంబిగించారు. ఆ ఐ.టి. ఉద్యోగులు చేసిన పని ఏమిటంటే.... ఆసుపత్రిలోని గోడలకు బ్రష్‌తో అందంగా పెయింటింగ్ వేయడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉండడంవంటి పనులు చేసి,సమాజ సేవలో తామేమి తక్కువ కామంటూ నిరూపించారు. ఇది అక్షరాల శనివారం ఉదయం ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి ఓ.పి.బ్లాక్సలోని గోడలకు



పెయింటింగ్ వేయడం, ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.లు సూచించిన ప్రాంతాల గోడలవద్దకూడ అందంగా ఐ.టి. ఉద్యోగులు,హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సిబ్బందికూడ తగిన భాగస్వామ్యంఅయి,ఈ శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని,ఆసుపత్రి పరిసరాలనుకూడ పరిశుభ్రం చేసి, రోగుల్లో,వారి బంధువుల్లో,ఆసుపత్రి డాక్టర్ల, సిబ్బందిచేత, శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ వారినుద్దేశించి మాట్లాడుతూ నిత్యం కార్పొరేట్ కంపెనీల్లోని కంప్యూటర్లవద్ద ఎంతో బిజీగా గడుపుతూ విధులు నిర్వహించే ఐ.టి. ఉద్యోగులు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది శ్రమదానం కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని శ్రమదానం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఐ.టి.విద్యార్థులు సమాజంలో తాముసైతం అంటూ నిరూపించారని, ఇది ఎంతో గొప్ప విషయమని ఆయన అభినందించారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్, ఆర్.ఎం.ఓ. -1 డా.జయకృష్ణ, ఆర్.ఎం.ఓ. డా. మునవర్‌లుకల్పి 50కిపైగా ఐ.టి.ఉద్యోగులు,20 మంది హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సిబ్బందికల్పి 100 లీటర్లతో ఆసుపత్రి పాత గోడలకు పెయింట్ వేసి,గోడలను అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో డి. భారతి, సభ్యులు నేహా,ప్రీతం, ఆరిఫ్,తేజా,దివ్య,స్వర్ణ,కౌసల్య,ఉషా,హేమంత్,సూఎర్‌వైజర్ వాజీద్ తితరులు పాల్గొన్నారు.

# బేబి జోనిత నృత్య ప్రతిభకు ప్రశంసలు!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :భూమింగ్‌డేల్ నృత్యాలయ డాన్స్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు రవీంద్రభారతిలో తమ నృత్యప్రదర్శన ఇచ్చారు. బాలల ప్రతిభకు మరింత మెరుగు పర్చుకునేందుకు రవీంద్రభారతిలో జరిగే నృత్యసంబరాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించింది భూమింగ్‌డేల్ సంస్థ.బేబి జోనిత(జోస్ఫిన్ బూమింగ్‌డేల్ నృత్యాలయ డాన్స్ అకాడమీ డైరెక్టర్ కుమార్తె బేబి జోనిత).భారత్ ఆర్ట్స్ అకాడమీ మహాశివరాత్రిని పురస్కరిం చుకుని నిర్వహించిన నృత్యసంబరాల్లో బేబి జోనిత తన నృత్యప్రతిభను చాటింది. సంస్థ బేబి జోనితను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించింది. భూమింగ్‌డేల్‌డైరెక్టర్ జోస్ఫిన్ ను సంస్థ ప్రశంసించింది. బాలలను కళాకారులుగా తీర్చిదిద్దుతున్నందుకు అభినందించారు అతిథులు.

# 'భంభం భోలే'...భారత్ ఆర్ట్స్ సంబరం!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : భంభం భోలే-శీర్షికన భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా బాలల సంప్రదాయ నృత్యాలు విశేషంగా అలరించాయి.ఈ వేడుక రవీంద్రభారతిలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు లలిత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 30మంది వివిధ నృత్య అకాడమీల గురువుల ఆధ్వర్యంలో వారి శిష్యబృందం నృత్యాంశాలను ప్రదర్శించారు. తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,శ్రీవాణి-విక్రం, చకిలం స్వప్న శ్రీనివాస్ , 30మంది నృత్యగురువులు అతిథులుగా హాజరయ్యారు. నృత్యగురువులను, బాలలను సంస్థ తరఫున ఘనంగా సత్కరించి మెమెంటోలను ప్రదానం చేసారు.

# నృత్య గురువులకు సత్కారం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ వ్యవస్థాపకులు నృత్యగురువు విజయమాధవి, విధిసాయిజ - ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సంప్రదాయ నృత్య,సంగీత వేడుకను నిర్వహించారు. రాందాసు తేజావత్ (అడిషినల్ డీసీపీ, ఈస్ట్ జోన్,ట్రాఫిక్), నటి రాగిణి, నటి జ్యోతిరెడ్డి, హెల్త్‌ఫిట్‌నెస్ మోటివేటర్ అనుప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. 13మంది నృత్యగురువులు అతిథులుగా హాజరయ్యారు. గురువులను, వారి శిష్యబృందాన్ని సంస్థ ఘనంగా సత్కరించింది. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి.

# ఘనంగా 'ప్రాజ్ఞిక' 9వ వార్షికోత్సవం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్: ప్రాజ్ఞిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ 9వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.సంస్థ వ్యవాస్థపక అధ్యక్షులు ప్రవీణ్, ప్రధానకార్యదర్శి పారిజాత లు ఈ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సీల్‌వెల్ కార్పొరేషన్(బండారు సుబ్బారావు), గంగోత్రి కల్చరల్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ వేడుకలను 'ప్రాజ్ఞిక' నిర్వహించింది.దేశభద్రతకై నిరంతర కృషిచేస్తున్న వైజ్ఞానికోత్తములకు ' ప్రాజ్ఞిక సీల్‌వెల్ ఎక్సలెన్సీ అవార్డ్సు 2024' ను ప్రదానం చేసారు.శివపాల్ సింగ్, ఎంఎల్ నారాయణ,డా.ఎస్ఎస్ కళ్యాణ్ కమల్, డా.ఎన్వీ రామారావు, దయాకర్ రెడ్డి ముదిరెడ్డి-లకు ఈ అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. పూర్వ స్టేట్ ఎలక్షన్ కమిషినర్ సీ. పార్థసారథి ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దైవజ్ఞశర్మ, శరత్‌బాబు, మోహన్, పురుషోత్తం గౌడ్, మార్గం రాజేశ్ అతిథులుగా హాజరయ్యారు. మేరా భారత్ మహాన్ -శీర్షికన సీల్‌వెల్ స్వరాంజలి 12 పేరున ప్రముఖ గాయనీ గాయకులచే సినీసంగీత విబావరి నిర్వహించారు.సుజాత, పసుల లక్ష్మణ్ బి.శ్రీనివాస్,దేవాన్షి, షణ్ముఖ ప్రియ, లావణ్య, సరేశ్ కడలి, సింహ, ఏ.శ్రీనివాస్,సిద్ధు, కిషోర్,విక్కీ, సురేఖమూర్తి, మనోరమ -పాటలను ఆలపించారు.

# ప్రముఖ న్యాయవాది ఏఎల్ఎన్ రావు జీవితం ఆదర్శనీయం




### ఏఎల్ఎన్ రావు స్మారక క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో జస్టిస్ బి. నగేష్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :న్యాయవాద వృత్తి విలువలను పాటిస్తూ, అంకితభావంతో, క్రమశిక్షణతో ఆధార్శంగా నిలిచినా సీనియర్ న్యాయవాది ఏఎల్ఎన్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హైదరాబాద్, అంబర్ పెట్ క్రికెట్ గ్రౌండ్స్ లో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వి. కృష్ణ రావు సౌజన్యంతో రెండు రోజుల పాటు ఈ న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ముందుగా తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ జడ్జి బి. నగేష్ ఏఎల్ఎన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, బ్యాటింగ్ చేసి న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాము చేసే పనుల్లో ఒత్తిళ్లకు గురికావద్దని, గెలుపు, ఓటమిలను మనసు మీదకు తీసుకోవద్దని, ఆటల్లో కానీ, ఏ వృత్తిలోనైనా కానీ నైపుణ్యం, సమర్ధత ఉన్నపుడు విజయం వర్తిస్తుందని అన్నారు. క్రీడలు మానసిక వికాసంతోపాటు మనుషుల మధ్య ఉన్న బేదాభిప్రాయాలు తొలిగిపోవడానికి దోహదపడుతాయని తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఏఎల్ఎన్ రావు న్యాయవాదిగా అందరి మన్ననలను పొందాడని అన్నారు. నీతి, నియమాలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అయన పేరున క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు, జెసిజె కీర్తి సింహ, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, సభ్యులు దుస్సా జనార్దన్, ఎమ్మెల్యే నవీన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఏం. రామ్ చందర్ రావు, సి. దామోధర్వ్ రెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వి. ఎల్. ప్రవీణ్ కుమార్, సినీ నటి కావ్య, సిటీ సివిల్ కోర్ట్ బార్ అధ్యక్షులు వై. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి డి. హర్షవర్ధన్, ఐఏఎల్ రాష్ట్ర నాయకులూ కెవిఎల్, జయశ్రీనివాస్, పి. రాములు, కె. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ముగిసిన 'కళాభావన ఆలోచనల కళ' కార్యశాల

### ప్రధాన శిక్షకుడిగా ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ లో 'కళా భావన ఆలోచనల కళ' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన రెండు రోజుల కార్యశాల విజయవంతంగా ముగిసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు రమ్య గీతిక, ఏ.సంకీర్తన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, ప్రభావవంతమైన ఆలోచనల అభివృద్ధిపై అవగాహనను మరింతగా పెంచడానికి రూపొందించినట్టు వారు తెలిపారు. ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, నాగపూర్ లోని ప్రియదర్శిని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆర్చిటెక్చర్ అండ్ డిజైన్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్ హెచ్ మనాపురే ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారన్నారు. ఆర్కిటెక్చరల్ ప్రాజెక్టులపై అవగాహన ఏర్పరచడానికి, వాటిని విజయవంతంగా పూర్తిచేయడానికి శక్తివంతమైన సాధనంగా 'ఉన్నతంగా ఆలోచించడం' యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ మనాపురే తొలి రోజు కార్యశాలలో నొక్కి చెప్పినట్టు తెలిపారు. కమ్యూనికేషన్ కళను మెరుగుపరచడంపై దృష్టి సారించి, విద్యార్థులు తమ ఆలోచనలను సమర్థవంతంగా తెలియజేయడానికి వీలు కల్పించిందన్నారు. రెండవ రోజు, థీసిస్ విద్యార్థుల కోసం రూపొందించిన ఇంటెన్సివ్, యాక్టివిటీ-ఆధారిత సెషన్ అని, ఇందులో ముఖాముఖి చర్చలు నిర్వహించినట్టు తెలిపారు. అస్పష్ట ఆలోచనలను ప్రభావవంతమైన భావనలుగా మార్చడంలో ఇది విద్యార్థులకు ఉపకరించిందన్నారు. ఈ ముఖాముఖి విధానం లోతైన అవగాహనను, అర్థవంతమైన మార్పిడిని పెంపొందించిందని, ఇందులో పాల్గొన్న వారందరి ఆసక్తిని రెట్టింపు చేసినట్టు తెలిపారు. ఈ కార్యశాల ఒక పరివర్తనాత్మక అభ్యాస అనుభ వంగా నిరూపిత ˊమైందని, విద్యార్థులను విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు, ఉచ్చారణలో స్పష్టత, వారి సృజనాత్మక దృక్పథాలను ఆచరణలోకి తీసుకురావడానికి ఆత్మవి శ్వాసంతో సన్నద్ధం చేసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు ఆ ప్రకటనలో పేర్కొ న్నారు.



# ఓఆర్ఎస్ఎల్ తయారీదారుల ఆధ్వర్యంలో 'డయేరియా సే డార్ నహీ' క్యాంపెయిన్

### -రాబోయే 20 సంవత్సరాలలో ఐదేళ్లలోపు ఉన్న ఐదు మిలియన్ పిల్లలను చేరడమే లక్ష్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్: చిన్నారులలో డయేరియా మరణాలను అరికట్టడమే లక్ష్యంగా 'డయేరియా సే డార్ నహీ' క్యాంపెయిన్ ప్రారంభించినట్లు కెన్వ్యూ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఆనందనీ తెలిపారు. ఈ ప్రజారోగ్య క్యాంపెయిన్ పాపులేషన్ సర్వీసెస్ ఇంటర్నేషనల్ ఇండియా (పీఎస్ఐ ఇండియా)తో కలిసి చేస్తున్నామన్నారు. ఇటీవల వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆమోదిత ఫార్ములాతో రెడీ టు డ్రింక్ ఓఆర్ఎస్ ను ప్రారంభించామన్నారు. ఐదు మిలియన్ల 5 సంవత్సరాల లోపు చిన్నారులను 2సంవత్సరాలలో చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ క్యాంపెయిన్ ఉత్తరప్రదేశ్, బీహార్లోని 10 జిల్లాల్లో డయేరియాతో మృతి చెందే శిశువుల సంఖ్యను తగ్గించేందుకు, ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్'కు తోడ్పాటు అందిస్తూ.. దేశంలో డయేరియాతో చనిపోయే చిన్నారుల సంఖ్యను జీరోకు తీసుకెళ్లే లక్ష్యాన్ని సాధించేందుకు పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కెన్వ్యూ (ఓఆర్ఎస్ఎల్ తయారీదారులు), పీఎస్ఐ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, స్థానిక ఆరోగ్య అధికారులతో కలిసి సమగ్ర డయేరియా నిర్వహణ ప్రణాళికను అమలు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమాజంలో డయేరియా నిర్వహణపై అవగాహన పెంచనున్నామని తెలిపారు. డయేరియా నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఆరోగ్య కార్యకర్తలు (ఆశా) సామర్థ్యాన్ని పెంచడం ముఖ్యమన్నారు. డయేరియా కేసులను తొందరగా గుర్తించడం, ఐదేళ్ల లోపు పిల్లలకు ఒరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్), జింక్ పంపిణీ చేయడం ద్వారా సమగ్ర చికిత్స అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్, మథుర, ఉన్నావో, మోరాదాబాద్, గోండా, శ్రావస్తి, ఫిరోజాబాద్, బీహార్‌లోని సుపౌల్, దర్భంగా, పూర్ణియాలో అమలు చేయనున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) సూచించిన ఒరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) డయేరియా చికిత్సకు బంగారు ప్రమాణంగా (గోల్డ్ స్టాండర్డ్) పరిగణించబడుతుందన్నారు. అయినా, తక్కువగా సూచించబడుతుందన్నారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 (2019-21) ప్రకారం.. ఐదేళ్లలోపు పిల్లలకు ఓఆర్ఎస్ అందించబడే శాతం క్రమంగా మెరుగుపడుతుందన్నారు. ఇది 60.6శాతంగా ఉందని, అయిమా తక్కువగానే ఉందన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో డయేరియాతో బాధపడుతున్న పిల్లల్లో మూడింట రెండు వంతుల మంది (63 శాతం) తక్కువ నీరు తాగడం లేదా పూర్తిగా తాగకపోవడం అన్నారు. ఇది సమగ్ర డయేరియా నిర్వహణ పద్ధతుల అవసరాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు. ఓఆర్ఎస్ఎల్ మా ప్రతిష్టాత్మక ఎలెక్ట్రోలైట్ బ్రాండ్ అన్నారు. అధునాతన హైడ్రేషన్ ఫార్ములేషన్‌లతో ఫ్లూయిడ్, ఎలెక్ట్రోలైట్‌లు, ఎనర్జీ సంబంధిత శాస్త్రాన్ని ముందుకు తీసుకెళుతుందన్నారు. ఈ సందర్భంగా పీఎస్ఐ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ శర్మ మాట్లాడుతూ డయేరియా నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, శుభ్రత ప్రమాణాల ప్రచారం, పోషకాహార అలవాట్లను ప్రోత్సహించడం, ఓఆర్ఎస్ వినియోగాన్ని పెంపొందించడం వంటి చర్యలు అభినందనీయం అన్నారు. పీఎస్ఐ ఇండియా నేషనల్ హెల్త్ మిషన్, భారత ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు విశ్వసనీయ భాగస్వామిగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిని విస్తరించేందుకు, డయేరియా మరణాలను తగ్గించేందుకు కట్టుబడి ఉందన్నారు

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి మొహమ్మద్ ముస్తాక్ అలీని గెలిపించండి

### - ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రజాసమస్యల పరిష్కరంలో ముందుండే విద్యావంతుడు, మైనారిటీ బీసీ సామజిక వర్గానికి చెందిన ప్రజా గొంతుక, ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి అయినా మొహమ్మద్ ముస్తాక్ అలీ నీ గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మొహమ్మద్ ముస్తాక్ అలీ కు ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే మద్దతు ప్రకటించిందని పేర్కొన్నారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ లలో ఆప్ శ్రేణులు మొహమ్మద్ ముస్తాక్ అలీ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగ, దళిత, మైనారిటీ, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు ఆయనకే మద్దతు ప్రకటించాయని అన్నారు. బిసి, ఎస్.సి, ఎస్.టి లను విస్మరించి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ లు రెడ్డి సామాజిక వర్గానికే పెద్ద పీట వేయడం దుర్మార్గమన్నారు. ఓటుకు 5 వేలు, 2 వేలు ఆశజూపి గ్రాడ్యుయేట్ ఓటర్లలకు ప్రలోభాలకు కాంగ్రెస్, బీజేపీ లు గురిచేస్తున్నాయని అయన ఆరోపించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయతీగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలన్నారు. బీసీ నినాదంతో దూసుకెళ్తున్న బీసీ బిడ్డగా పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి మొహమ్మద్ ముస్తాక్ అలీ ను గ్రాడ్యుయేట్ ఓటర్లు సీరియల్ నెంబర్ 43, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు మొహమ్మద్ ముస్తాక్ అలీ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే శాసన మండలిలో ప్రజల గొంతుకగా, ప్రజాసమస్యల పరిస్కారం కోసం గళమెత్తుతాడని డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు.

## తెలంగాణలో ఋతు పరిశుభ్రత కార్యక్రమానికి తన మద్దతును తెలిపిన జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్

आपत्काले रक्षिष्यामि
GIC Re

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహకారంతో తెలంగాణలో ఋతు పరిశుభ్రతను ప్రోత్స హిం చేందుకు విశేషమైన చర్య తీసుకుంది. పెద్దపల్లి, యాదాద్రి, వరంగల్ గ్రామీణ, గిరిజన జిల్లాల్లోని 27 ప్రభుత్వ పాఠశాలల్లో 8,100 మంది విద్యార్థినులకు ప్రయోజనం కల్పించే ఈ కార్యక్రమాన్ని యాదాద్రి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం , భువనగిరిలో ప్రారం భించారు. 'ప్రాజెక్ట్ డిగ్నిటీ' లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం, తక్కువ ఆదాయ నేపథ్యం గల విద్యార్థినులలో ఋతు ఆరోగ్య నిర్వహణను మెరుగుపరచడానికి సమగ్ర మద్దతును అందించడంపై దృష్టి సారించింది. ఇందులో పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల ఏర్పాటు, పరిశుభ్రత సామగ్రి పంపిణీ, అవగాహన కార్యక్రమాలు మరియు ఆరోగ్య శిక్షణలు అందించబడతాయి. ఈ ప్రాజెక్ట్, తెలంగాణ జిల్లా విద్యాధికారి మరియు బాలికల అభివృద్ధి అధికారి సహకారంతో ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతోంది.జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ జయశ్రీ బాలకృష్ణ,, మాట్లాడుతూ , "సరైన ఋతు పరిశుభ్రత నిర్వహణ యువతుల విద్య మరియు సమగ్ర శ్రేయస్సుకు కీలకం. జీఐసీ రీ లో, మేము కమ్యూనిటీలపై శాశ్వత ప్రభావాన్ని చూపే కార్యక్రమాలను మద్దతు ఇవ్వడానికి నిబద్ధంగా ఉన్నాము. అవసరమైన పరిశుభ్రత ఉత్పత్తులు మరియు అవగాహన కార్యక్రమాలను అందించడం ద్వారా, వనరుల కొరత కారణంగా ఏ విద్యార్థినికి కూడా విద్యలో అంతరాయం కలగకుండా చూడడమే మా లక్ష్యం. ఈ అర్థవంతమైన మార్పును ముందుకు తీసుకెళ్లేందుకు లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం మాకు గర్వంగా ఉంది."ఋతు పరిశుభ్రత ఉత్పత్తులకు ప్రాప్యతను నిర్ధారించడం ద్వారా, ఈ కార్యక్రమం సమాన విద్యా అవకాశాలను ప్రోత్సహించడంతో పాటు, కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది మరియు స్వచ్ఛమైన మరియు పర్యావరణ అనుకూలంగా ఉండేలా పారవేయడం కోసం సరైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి పారిశుద్ధ్య పద్ధతులను ప్రోత్సహిస్తుంది. అని అన్నారు.

# మండే ఎండలతో...మల్కాజిగిరిలో నీటి ఇక్కట్లు ఆరంభం

● కనీస అవసరాలు తీర్చుకోవడానికి నీళ్లు కరువు ● బిందెడు నీళ్ళు...ఇవ్వండి మహాప్రభో...అంటూ మహిళల మొర



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నీటి ఇక్కట్లు ఆరంభమైనాయి. ముఖ్యంగా మురికి వాడల్లో ప్రజల గోస అంతా ఇంతా కాదు. ప్రధానంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలో అతి పెద్ద మురికి వాడ...ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్. గత కొంత కాలంగా వాడుక నీరు దొరకక స్థానిక ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ వాడుక నీటి కోసం స్థానికులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. అసలే రోజు రోజుకు ఎండలు బాగా పెరిగి పోతున్నాయి. ఇళ్లలో కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేవని స్థానిక మహిళలు రోడ్డు ఎక్కుతున్నారు. తమకు ఇండ్లల్లో బోర్లు లేకపోవడం, ప్రభుత్వం అందిస్తున్న పైప్ లైన్ ద్వారా అందచేస్తున్న నీళ్లు సరిగా రాకపోవడంతో తమకు ఇప్పుడు కనీసం స్నానాలు చేయడానికి కూడా రెండు బిందెలు నీళ్లు కూడా రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. వేసవి ఆరంభంలోనే ప్రారంభమైన నీటి సమస్యను పలుమార్లు సంబంధిత అధికా రులకు, ఎమ్మెల్యే, కార్పొరేటర్ ల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేదని వాపోయారు. ఎన్నికల సమయంలో మాత్రం ఓట్ల కోసం మా వద్దకు వచ్చి, తమను గెలిపిస్తే నీటి సమస్యలు తీరుస్తానని హామీలు ఇచ్చిన కార్పొరేటర్, మల్కాజిగిరి ఎమ్మెల్యే తమ గోడు పట్టించుకోవడం లేదని స్థానిక మహి ళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఎన్నికల ప్పుడు మా ఓట్ల కోసం...మా ఇంటికి వస్తారు కదా..అప్పుడు వారికి, ఆ పార్టీ నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెబుతామని స్థానికులు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి తమ బస్తీలో నీటి సమస్య తీర్చక పోతే జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట, అలాగే ప్రజా ప్రతినిధుల ఇళ్ళ ముందు ధర్నా చేస్తా మని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ వాసులు హెచ్చరించారు.

# అనుమతులు ఉండవు అడిగేవాడు ఉండడు

● దోచుకుంటున్న టౌన్ ప్లానింగ్ ● మేనేజ్ చేస్తా అంటూ బిఆర్ఎస్ నేత నిలువుదోపిడి ● ఎమ్మెల్యే పేరును బద్నామ్ చేస్తున్న శ్రీకరుడు ● చర్యలుడికి చూస్తున్న కమిషనర్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు గోరంతైతే నిర్మాణాలు కొండంత అన్న చందంలా తయారయ్యాయి. అక్రమ నిర్మాణాల వద్ద ఇస్తారాజ్యాంగ దోచుకెళ్ళుండటంతో ప్రశ్నించే వాడే కరువయ్యారు. ఇక కొంత మంది బిఆర్ఎస్ లీడర్లు అక్రమ నిర్మాణాలను కాంట్రాక్టు తీసుకుని మున్సిపల్, ప్రెస్ ను మేనేజ్ చేస్తామని ఒక్కో భవనం వద్ద 5 లక్షలు వసూళ్లు చేసి వెనుకేసుకుంటున్నారు. ఎవరైనా వస్తే ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ మా వెనుకే ఉన్నారని మీ భవనాలకు ఏమి కాకుండా చూస్తామని గల్లీ లీడర్లు హామీ ఇస్తున్నారు. ఇలా ఇటు లీడర్లు అటు అధికారులు కలిసి అక్రమ నిర్మాణాల వద్ద దోచుకెళ్తున్నారు. లిగ్రౌండ్ ప్లస్ టు అనుమతులేలి నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ వాసవి లే అవుట్ లో ప్రస్తుతం పదుల సంఖ్యల్లో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకుంటున్నాయి. దాదాపు ప్రతి భవనానికి గ్రౌండ్ ప్లస్ 2 అనుమతులు మాత్రమే ఉన్నాయి. కానీ నిర్మించింది మాత్రం గ్రౌండ్ ప్లస్ 4 అంతస్థులు. నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాల వద్ద అడ్డగోలుగా దోచుకుంటున్నారు. లిప్రెస్, అధికారులంటూ శ్రీకరుడి వసూళ్లులి





అక్రమ నిర్మానాల వద్ద అన్ని నేను చూసుకుంటానని కాంట్రాక్టు పొందిన గల్లీ లీడర్ శ్రీకర్ ప్రెస్, టౌన్ ప్లానింగ్ చూసుకుంటానని పెద్ద ఎత్తున వసూళ్లు చేశాడని తెలుస్తుంది. ఎవరైనా ప్రశ్నిస్తే ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ మనిషినంటూ బెదిరిస్తున్నాడు. ఫలితంగా ప్రజా సేవకుడు, ఎంతో గొప్ప వ్యక్తిత్వం ఉన్న ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ బద్నామ్ అవుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లు సాధించి ప్రజా ఆశీర్వాద్దం పొందిన నేతైనా వివేకానంద గౌడ్ ఇలాంటి నేతలను పార్టీ నుండి తొలగించాలని

# జలమండలిలో నలుగురికి కారుణ్య నియామకం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలిలో నలుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగా మరణించిన నలుగురి ఉద్యోగుల వారసులకు.. వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాల్ని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేసి బాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సురేష్, ఇతరులు ల్గొన్నారు.



# స్కేటింగ్ ఈవెంట్‌లో మెరిసిన అలీజా బుఖారీ స్పోర్ట్స్ ఫెస్ట్ 2024-25లో మొదటి స్థానం




చార్మినార్, మేజర్ న్యూస్: స్పోర్ట్సెఫెస్ట్ 2024-25లో స్కేటింగ్ ఈవెంట్లో హైదరాబాద్ కు చెందిన చిన్నారి అలీజా బుఖారీ తన సత్తా చాటింది. సోమవారం నాడు హైదరాబాద్లోని పాఠశాలలో జరిగిన స్పోర్ట్సెఫెస్ట్ 2024-25లో స్కేటింగ్ ఈవెంట్లో చిన్నారి విద్యార్థి అలీజా బుఖారీ మొదటి స్థానం సాధించింది. అలీజా బుఖారీ మొహమ్మద్ క్యాప్ మార్ట్స్ యాజమాని మొహమ్మద్ ఇలియాస్ బుఖారీ మనవరాలు, ఇషాక్ బుఖారీ కుమార్తె అయిన అలీజా బుఖారీ హైదరాబాద్ నగరంలోని ఖాజాగూడలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ 2సీ తరగతికి చెందిన అలీజా బుఖారీ స్పోర్ట్సెఫెస్ట్ 2024-25లో స్కేటింగ్ ఈవెంట్లో మొదటి స్థానంలో నిలిచింది. అలీజా బుఖారీకి కుటుంభ సభ్యులతోపాటు మొహమ్మద్ క్యాప్ మార్ట్స్ యాజమాని మొహమ్మద్ ఇలియాస్ బుఖారీ సన్నిహితులు శ్రేయోభిలాషులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లు తనిఖీ చేసిన ఈడీ




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-6 ఎస్.ఆర్. నగర్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ పర్యటించారు. డివిజన్ పరిధిలో ట్యాంకర్ డిమాండ్ అధికంగా ఉన్న.. బంజారాహిల్స్, ఎర్రగడ్డ ఫిల్లింగ్ స్టేషన్లను ఆయన సందర్శించారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకి ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి?, ఎన్ని డెలివరీ చేస్తున్నారు? తదితర వివరాలు తనిఖీ చేశారు. ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ఇన్ ఛార్జిలతో మాట్లాడి వివరాలు కనుక్కున్నారు. అక్కడ సౌకర్యాల మెరుగు కోసం కావాల్సిన పనుల్ని మంజూరు చేశారు.బంజారాహిల్స్ ఫిల్లింగ్ స్టేషన్ లో 8 ఫిల్లింగ్ పాయింట్స్, 44 ట్యాంకర్లు ఉండగా.. రోజుకి 300 ట్రిప్పులు డెలివరీ చేస్తున్నారు. ఇక ఎర్రగడ్డ ఫిల్లింగ్ స్టేషన్ లో 4 ఫిల్లింగ్ పాయింట్స్, 29 ట్యాంకర్లు ఉండగా రోజుకి 150 ట్రిప్పులు డెలివరీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీఎం హరిశంకర్, ఇతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుందాం

**ప్రధాని మోడీ నాయకత్వంలో దేశ సమగ్రాభివృద్ధికి మద్దతు పలుకుదాం**

**బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ సమగ్రాభివృద్ధికి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్ మండలంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ బండారు భాస్కర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గం అభ్యర్థి మల్కా కొమరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల అధ్యక్షులు సంతోష్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ సెక్రటరీ పవన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద శాతం క్లెయిమ్ భరోసాతో 'హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ క్లిక్ 2 ప్రొటెక్ట్ అల్టిమేట్'

హైదరాబాద్, మేజర్ న్యూస్: వినియోగదారులకు వంద శాతం క్లెయిమ్ భరోసాతో 'హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ క్లిక్ 2 ప్రొటెక్ట్ అల్టిమేట్' అందుబాటులోకి వచ్చింది. ఇందుకోసం పాలసీబజార్, హెచ్‌డీఎఫ్‌సీ భాగస్వామ్యం అయ్యాయి. ఈ పాలసీ ప్రధానంగా బీమా కొనుగోలులో సులభతరం, క్లెయిమ్ ప్రక్రియలో సరళత అనే రెండు కీలక అంశాలు లక్ష్యంగా రూపొందించబడింది. ఈ సందర్భంగా పాలసీబజార్.కామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీబీఓ సంతోష్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ పాలసీలో అనేక ఫీచర్లు కలవన్నారు. అవి.. పాలసీ ముగిసే సమయంలో చెల్లించిన ప్రీమియం తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. నిర్దిష్ట టెర్మినల్ ఇల్నెస్ (మరణ సన్నిహిత వ్యాధులు) ఉన్నపుడు డెత్ బెనిఫిట్ ముందుగానే అందుబాటులోకి వస్తుందన్నారు. ఆరు నెలల వెయిటింగ్ పీరియడ్ వర్తించునన్నారు. పాలసీ మధ్యలోనే నిష్క్రమించాలనుకుంటే, పూర్తి ప్రీమియం (పన్నులు మినహా) తిరిగి పొందే అవకాశం కలదన్నారు. ఈ ఫీచర్లు వినియోగదారులకు ఆర్థిక భద్రతతో పాటు మానసిక శాంతిని కూడా అందిస్తాయని తెలిపారు. ఈ పాలసీ పది లక్షలు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయం గల ఉద్యోగుల లక్ష్యంగా తెచ్చామన్నారు. పాలసీ జారీ సమయంలో కచ్చితమైన మెడికల్ ప్రక్రియను అనుసరిస్తుందన్నారు. ఈ పాలసీ ప్రస్తుతం ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, అహ్మదాబాద్, పుణే వంటి ప్రధాన పట్టణాల్లో అందుబాటులో ఉందన్నారు. ఈ పాలసీ మా దీర్ఘకాలిక భాగస్వామ్యానికి నిదర్శనమన్నారు. ఇది ఇండస్ట్రీ-ఫస్ట్ ప్రోగ్రామ్‌గా, క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో అనిశ్చితులను తొలగించి బీమా రంగాన్ని మరింత కస్టమర్-సెంట్రిక్‌గా మార్చే దిశగా తీసుకున్న ఒక ముందడుగు అన్నారు.
ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ చీఫ్ బ్రోసీఏ %డ% డిజిటల్ అలయన్స్ ఆఫీసర్ జతిన్ సభానీ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నిరంతరం అభివృద్ధి చెందుతున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాలసీబజార్‌తో కలిసి, మా కస్టమర్ల కుటుంబాల భద్రతకు కట్టుబడి ఉన్నామన్నారు. అత్యంత సున్నితమైన కాలంలో ఆర్థికంగా భద్రత కలిగి ఉండేలా చూడటమే లక్ష్యమన్నారు. మా ఈ పాలసీ ఈ ప్రతిపాదనను మరింత బలోపేతం చేస్తుందన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ క్లిక్ 2 ప్రొటెక్ట్ అల్టిమేట్ టర్మ్ ఇన్సూరెన్స్ రంగంలో కీలకంగా నిలుస్తుందని తెలిపారు. ఇది వినియోగదారుల ప్రయోజనాలను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతుందన్నారు. అయితే, వినియోగదారులు కొన్ని విషయాలు గమనించాలన్నారు. పాలసీ చెల్లుబాటులో ఉండాలన్నారు. మృతి చెందే సమయానికి అన్ని ప్రీమియమ్‌లు పూర్తిగా చెల్లించబడాలన్నారు.

# అక్షయ విద్యా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- అక్షయ విద్యా ఫౌండేషన్ విద్యాభివృద్ధికి విశేష కృషి
- పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పిజిఆర్ నగర్ లో అక్షయ విద్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ , మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్, యు డి సి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, కూకట్పల్లి డీసీ గంగాధర్, బాలానగర్ డిసిపి సురేష్ కుమార్, బాలానగర్ ఏసిపి హన్మంత రావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీ మాట్లాడుతూ అక్షయ విద్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సహకారంతో అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ఎల్లమ్మ బండ ప్రాంతంలో ప్రారంభించుకోవడం చాల సంతోషకరమైన విషయం అని, ఇక్కడి ప్రాంత పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , ఈ చక్కటి సదావకాశంను సద్వినియోగపర్చుకొని ఉపాధి అవకాశాలు అందివుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అక్షయ విద్య ఫౌండేషన్ సేవలు అమోఘం, పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే కాంతి రేఖ అక్షయ విద్య ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినదిస్తున్నానని, 12 ఏళ్ల నుంచి అక్షయ విద్య ఫౌండేషన్ బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను అందిస్తుందన్నారు. పేదవాళ్ల యొక్క జీవితాలు విద్య ద్వారానే మారుతోందని ఒక వ్యక్తి గనుక చదువుకుంటే మూడు తరాల తలరాత మారుతుంది అనే సిద్ధాంతంతో వేలాది మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తుంది. ఈ 12 ఏళ్లల్లో సాధించినటువంటి విజయాలను స్మరించుకుంటూ 500 మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారు. విప్రో, గూగుల్, అలాగే ప్రభుత్వ రంగ సంస్థలైన పోస్టల్ డిపార్ట్మెంట్,డీ.ఎ.స్సీ లో ఉద్యోగాలు సాధించారు. ప్రతిష్టాత్మకమైన ఐఐటీ ఖరగ్పూర్ లాంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించారు. తల్లిదండ్రులు లేని, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి,వారి ఉన్నత చదువులకి స్కాలర్ షిప్ ను అందించడం. సాంకేతిక విద్యా నైపుణ్యాలు మెరుగుపరచడం కొరకు 200 కు పైగా ల్యాప్ టాప్ లను పంపిణీ చేయడం జరిగినది. ఈ రోజు చదువులతో పాటు సాంకేతిక, నైపుణ్యాలను పెంపొందించుకుంటే విజయం సిద్ధిస్తుంది. ఆకాశమే హద్దుగా ప్రపంచం శాస్త్ర ,సాంకేతిక నైపుణ్యాలు అస్త్రాలతో దూసుకుపోతుంది. డిజిటలీకరణ , యాంత్రీకరణ ,కృత్రిమ మేధా విజృంభనలతో ఉద్యోగ విపణి లో శరవేగంగా మార్పులు వస్తున్నాయి. విద్యార్థులు సృజనాత్మకత ,వినూత్నతకు గుణాత్మకమైన నైపుణ్యాలు జోడిస్తూ నవీన ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు పొందాలి విద్యార్థులు విశాల దృక్పథం, కుతూహలం ,కొత్త విషయాల పై ఆసక్తి కలిగివుండాలి, మంచి ప్రణలికతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ,చదవలనే తపన కష్టపడే తత్వం ,క్రమశిక్షణ ఉంటె ఎంతటి విజయం అయినా స్వంతం అవుతుంది. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ,సమాజంకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి అని పిఎసి చైర్మన్ గాంధీ విద్యార్థులకు తెలియచేశారు. అక్షయ విద్య ఫౌండేషన్ వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని బిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కులగణనతో బీసీల సంక్షేమం వేగవంతం: ఎం. అరవింద్ కుమార్ యాదవ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి బలహీన వర్గాల ఆకాంక్షలను తీరుస్తున్న సెఎం రేవంత్‌రెడ్డి కి యాదవ కుల సామాజిక వర్గాల నేతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కృజ్ఞతలు తెలిపారు.
న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఈ వేడుకను తెలంగాణ యూత్ కాంగ్రెస్ నిర్వహించింది. ఎం. అరవింద్ కుమార్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి ఏపీలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ ఎప్పుడూ ఎవ్వరూ చేయనివిధంగా కులగణన చేసి ప్రతి సామాజిక వర్గం లెక్కలను తేల్చిచెప్పిన సర్వే అభినందనీయమని మార్గదర్శకు సీఎం రేవంత్‌రెడ్డిని అభినందించారు,
కృతజ్ఞతలు తెలిపారు అరవింద్‌కుమార్ యాదవ్.బీసీలకు కాంగ్రెస్ ప్రజాపాలన స్వర్ణ యుగమని ఆయన పేర్కొన్నారు. కులగణనతో బీసీల సంక్షేమం వేగవంతం అవుతుందని ఎం. అరవింద్ కుమార్ యాదవ్ అన్నారు.

# విద్యార్థులకు ఇంటరాక్టివ్ సెషన్




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం వారు 2024-27 బ్యాచి విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్ సంబంధిత ఇంటరాక్టివ్ సెషన్ మెక్డోనాల్డ్ కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, తరుణ్ నిర్వహించారు. మూడు సంవత్సరాల పాటు ఆంజాబ్శిక్షణను విజయవంతంగా ఎలా పూర్తి చేయాలో విద్యార్థులకు నేర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు, బిబిఎ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. సుబ్రహ్మణ్యం, డాక్టర్ పి. రమాదేవి, డాక్టర్ బి. నరసింహ, డాక్టర్ ఎస్. శారా దేవి, బాలా నాయక్ మరియాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్పేట్ సాయి నగర్ కాలనీకి చెందిన పిన్నవురాల శ్రీజ ఇంటర్ రెండవ సంవత్సరం పూర్తి చేసి, ఇంటి దగ్గరే ఉంటుంది. సోమవారం ఉదయం తల్లిదండ్రులు బయటకు వెళ్లిన తర్వాత శ్రీజ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లారు. తల్లిదండ్రులు వచ్చి చూసేసరికి కూతురు కనిపించకపోవడంతో చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# టెండర్లు పూర్తయి పనులను వెంటనే ప్రారంభించాలి

– జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి






హయత్ నగర్, మేజర్ న్యూస్: టెండర్లు పూర్తయిన భూగర్భ డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అధికారులను కోరారు. సోమవారం ఆయన హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్బి జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కు సంబంధిత ఏఈనితో కలిసి సమస్యలను తెలియజేస్తూ, వేసవి కాలం దృష్ట్యా రిపేర్ లో ఉన్న హ్యాండ్ బోర్లను, టెండర్ అయ్యి శాంక్షన్ తో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇంద్రానగర్ కాలనీలోని వేసవికాలంలో ప్రత్యేకంగా ఉపయోగించే హ్యాండ్ పంప్ బోర్లను వెంటనే రిపేరు చేయాలని, అదేవిధంగా నిత్యం పొంగుతూ కాలనీ వాసులకు ఇబ్బందికరంగా ఎదురవుతున్న సమస్యను ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ లైన్ల ను కూడా నూతనంగా నిర్మించాలన్నారు. తాగునీటి సప్లై లో కొన్ని కాలనీలకు ప్రెషర్ తక్కువ వస్తున్న లైన్లను వెంటనే సరి చేసి సమస్య తలెత్తకుండా చేయాలని కోరారు..

# మల్కాజిగిరి నియోజకవర్గంలో తాగు, వాడుక నీటి సమస్యలు పరిష్కరించండి

**● పాడైపోయిన 70 బోర్లు మరమ్మతు చేయించాలి ● జలమండలి అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో అనేక కాలనీలు, బస్తీలలో నెలకొన్న తాగు, వాడుక నీరు సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,బీఆర్ఎస్ నాయకులతో కలిసి జలమండలి జిఎం అశోక్ రెడ్డికి వినతి పత్రం అందచేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గౌతంనగర్ డివిజన్ పరిధి లోని వివిధ కాలనీలలో నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాల న్నారు. దీని కోసం మహేంద్ర హిల్స్ లో ఉన్న రిజర్వాయర్ నుండి నీటి సరఫరా సామర్థ్యా న్ని పెంచి, ఎక్కువసేపు నీళ్లు సరఫరా జరిగే లా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఈ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో బోర్లు పాడైపోయాయన్నారు. దీంతో వాడుక నీటి కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారని, వాటిని మరమ్మతు చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని కోరారు. గౌతంనగర్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ పునరుద్ధరించాలని, అదే విధంగా మల్కాజిగిరి పరిధిలోని 1300 మంది కన్సుమర్ల మీటర్ కాన్ నెంబర్లు మహీంద్రా హిల్స్ సెక్షన్ కు మార్చాలని కోరారు తద్వారా మంచినీటి సరఫరా కూడా మెరుగ్గా ఉంటుం దని ఎమ్మెల్యే తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గానికి సరఫరా అయ్యే నీటిని కొంత మేరకు పారిశ్రామిక అవసరాలకు సరఫరా చేయడం మానుకోవాలన్నారు. మంచినీటి సరఫరా సమయం పెంచాలని ఆయన కోరారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలో దాదాపు 70 బోర్లు చెడిపోయాయని వాటిని మరమత్తులు చేయించాలని సూచిం చారు. మల్కాజిగిరి డివిజన్ కృపా ఆనంద్ అపార్ట్మెంట్స్ లో ఒక్క రూపాయి కనెక్షన్లను పునరుద్ధరించాలని రెండు పవర్ బోర్లు కూడా వేయించాలని జలమండలి యం.డి. అశోక్ రెడ్డిని ఎమ్మెల్యే కోరారు.తమ వినతికి అధికారులు సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు బద్దం పరశురాంరెడ్డి, జగదీష్ గౌడ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లకు–బ్లూ కోల్ట్స్–పెట్రోల్ కార్ సిబ్బందికి ప్రత్యేక సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ఆధ్వర్యంలో సోమవారం గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ ప్లాజా ఫంక్షన హాల్‌లో ఇన్‌స్పెక్టర్లకు–బ్లూ కోల్ట్స్–పెట్రోల్ కార్ సిబ్బందికి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డి.సి.పి. చంద్రమోహన్ ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు,బస్తీల్లో శాంతభద్రతల పరరక్షణలో నిర్వహిస్తున్న విధులపట్ల ఎంతో అంకితభావంగా విధులు నిర్వహించాలని,యాటి డిసెక్రేషన్ డ్రిల్ కిట్స్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జోన్ పరిధిలోని ఏ.సి.పి.లు,అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌సెక్టర్లు, బ్లూ కోల్ట్స్,పెట్రోల్ కార్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి : పెద్దిగారి బాలప్రసాద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులు, అధ్యాపకులు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని టిసిఎస్ సంస్థలో ప్రధాన కన్సల్టెంట్, డిజిటల్ ఉపక్రమణాల సాంకేతికత అధిపతి పెద్దిగారి బాలప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ప్రగతినగర్ లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో కన్వర్జెన్స్ 2కె25 పేరిట వార్షిక సాంకేతికోత్సవం ముగిసింది. ఈ వేడుక ముగింపు సభలో ముఖ్య అతిథిగా టిసిఎస్ సంస్థలో ప్రధాన కన్సల్టెంట్, డిజిటల్ ఉపక్రమణాల సాంకేతికత అధిపతి పెద్దిగారి బాలప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతాభివృద్ధి అతి వేగంగా రూపాంతరం చెందుతున్న కాలమిదని, విద్యాసంస్థలు తమ విద్యార్థులను, అధ్యాపకులను కూడా ఈ పెనుమార్పులను అందుకునేలా సన్నద్ధం చేయవలసిన అవసరముందని అన్నారు. కన్వర్జెన్స్ వేడుకను పేరుకు తగినట్టుగా వివిధ సాంకేతికతల కలయికకు వేదికగా 25 యేళ్ళకి పైగా నిర్వహిస్తున్నందుకు విఎన్ఆర్ విజేఐఈటీ యాజమాన్యాన్ని, విద్యార్థులను, నిర్వాహకులను ఆయన అభినందించారు. కృత్రిమమేధ, రోబోటిక్స్, ఆటోమేషన్ వంటి సాంకేతికతలేవైనా సమాజహితానికి, సర్వతోముఖాభివృద్ధికి ఏకోన్ముఖం కావలసిన అవసరాన్ని కన్వర్జెన్స్ నొక్కి చెబుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థి పురోగతి డీన్ ఆచార్య డా.వై. పద్మశాయి మాట్లాడుతూ వివిధ కార్యశాలలు, హ్యాకథాన్, క్యాడథాన్, కోడింగ్ కాంటెస్ట్, ప్రాజెక్ట్ కాంటెస్ట్, క్యాంపస్ ఆటోమేషన్, సరదా పోటీలు, సమాజహిత కార్యక్రమాల వంటి వివిధాంశాల సమాహారంగా జరిగిన రెండు రోజుల టెక్నికల్ సింపోజియంలో నగరంలోని వివిధ కళాశాలల నుంచే కాక ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా విద్యార్థులు వచ్చి పాల్గొన్నారని తెలిపారు. తదనంతరం కళాశాల ప్రధానాధ్యాపకులు ఆచార్య డా. సి.డి. నాయుడు మాట్లాడుతూ ఈ వేడుకలు అందించిన ప్రేరణతో విద్యార్థులు ఈ రెండు రోజుల్లో రూపొందించిన సృజనాత్మక సాంకేతిక పరిష్కారాలను కళాశాలలోని పరిశోధన, నవకల్పన కేంద్రాల ద్వారా మరింత అభివృద్ధి చేసి విజ్ఞానజ్యోతి నుంచి మూలధనంతో అంకురసంస్థలుగా రూపొందించవచ్చని అన్నారు, ఇదే ప్రాంగణంలో ఉన్న విజె హబ్ ద్వారా వచ్చే సహకారంతో విద్యార్థులు స్టార్టప్ సమారంభకులుగా ఎదగవచ్చని ప్రోత్సహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనటం ముదావహమన్నారు. ఈ అవకాశానికి బాటలు వేసిన వారి జిజ్ఞాస ఒక విత్తనంగా మొలకెత్తి, పచ్చని భవిష్యత్తుకు చిగురు తొడగనుందని కళాశాల సంచాలకులు ఆచార్య డా. బి. చెన్నకేశవరావు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. కన్వర్జెన్స్ 2కె25 ముగింపు వేడుకల్లో కళాశాలకి చెందిన విద్యార్థి కూటములు క్రెసెండో, లైవ్వైర్ తమ సంగీత నృత్య ప్రదర్శనలతో ఆహూతులను అలరించాయి.

# కమ్యూనిటీ హాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. కవాడీ గూడ డివిజన్ పరిధిలోని ఉన్ని కోటాలో కోటి 10 లక్షల వ్యాయంతో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ హాల్ స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. ఉన్ని కోటాలో దాదావు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి అన్నారు. ఏ చిన్న శుభకార్యం జరుపుకోవాలని బయటకు వెళ్లాల్సి వస్తుందని. ఫంక్షన్ హాల్లో చేసుకోవాలంటే రికారిడితే డొక్కాడని తమలాంటి వారికి భారమవుతుందని. తమకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. అందుకే పేద. మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉంటున్న ఇక్కడ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. దీంతో ఉన్ని కోట వాసులు శుభకార్యాలు జరగడానికి అనువుగా ఉంటుందని చెప్పారు

# ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది - ఎమ్మెల్యే తలసాని

**మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; ఉచిత వైద్య శిభిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎంఎల్ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం రాంగోపాల్ పేట డివిజన్ లోని కుర్మబస్తీ లో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రింటర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని ఎంఎల్ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎంఎల్ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ బీపీ పరీక్ష చేయించుకోగా నార్మల్ ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదలు అధికంగా నివసించే బస్తీలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం ప్రింటర్స్ డే సందర్భంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ ఇతర సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం జలంధర్ గౌడ్ మాట్లాడుతూ... మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రింటింగ్ మిషన్ ఆవిష్కర్త జోహన్నస్ గూటన్ బర్గ్ సంస్మరణార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 24న ప్రింటర్స్ డే ను గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ శిబిరాన్ని దాదాపు 200 మందికి పైగా సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరం సౌత్ ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ నాయకుడు విష్ణు ప్రసాద్ సహకారంతో నిర్వహించబడినది. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహంకాళి పోలీస్ ఇన్స్ పెక్టర్ పరశురాం, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్ కుమార్, నాగులు, పబ్బా ప్రకాష్, చంద్ర ప్రకాష్, వైద్యులు గౌతం, రాకేష్ గౌడ్, మీనల్ చంద్ర, సునీల్, రేయన్, రాజశేఖర్, సుచరిత, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, సభ్యులు ప్రసన్న, హరి కుమార్, శ్రవణ్, మహేష్, శివ కుమార్, వేణు, పూర్ణ చందర్, అభిలాష్, సుబ్బు, బస్తివాసులు దౌల్తాబాద్ రాజేందర్, మల్లికార్జున్, హర్షిత్, శౌర్యానంద్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వమత సారమే మానవ జీవన విధానం

## ఎమ్మెల్యే వివేకానంద




దుండిగల్ మేజర్ న్యూస్ : సర్వమత సారమే మానవ జీవన విధానమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద నూతనంగా నిర్మించనున్న మస్జిద్ – ఈ – మహబూబున్నీసా బేగం, మెహబూబా అఖ్తరి మస్జిద్ కు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సర్వమత సారమే మానవ జీవన విధానమన్నారు. అల్లా దయతో నిర్మాణం త్వరగా పూర్తి కావాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ నాయర్, చర్చి గాగిల్లాపూర్ బిఆర్ఎస్ మైనారిటీ ప్రెసిడెంట్ రాహత్ అలీ, మేడ్చల్ మల్కాజ్గిరి ఉర్దూ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నసీరుద్దీన్ ఖాద్రీ, ఖాజీ మహమ్మద్ అబ్దుల్ రషీద్, నాయకులు షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ భాషా, శంషుద్దీన్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి, అభినందించారు. శంకర్ నగర్ కాలనీ అభివృద్ధికి, పార్క్ అభివృద్ధి పనులకు రూ.10,00,000, పది లక్షలు సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు రూ. 5,00,000 వ్యయంతో ఎమ్మెల్యే డి ఎఫ్ ఫండ్స్ ద్వారా పార్క్ అభివృద్ధి, సీసీ కెమెరాల ఏర్పాటుకై నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరు పత్రాలను శంకర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా పార్క్ అభివృద్ధి, సీసీ కెమెరాల ఏర్పాటుకై నిధుల మంజూరికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందచేయడం జరిగిందని, శంకర్ నగర్ కాలనీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు కె. ప్రవీణ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిటి చౌదరి, జనరల్ సెక్రెటరీ వి కృష్ణ మూర్తి, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ , సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు . కృష్ణమూర్తి, శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ మల్లికార్జున రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్స్ నెస్ట్ గ్లోబల్ స్కూల్,తుషార్ ప్లే స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ లోని స్కాలర్స్ నెస్ట్ గ్లోబల్ స్కూల్, తుషార్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అందరిని అలరించాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు. విద్యార్థులకు బాల్యం నుంచే నాణ్యమైన విద్యను అందించాలని వారిలో ధైర్యం ఆత్మవిశ్వాసం పెరిగేలా భోదనలు ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్ గుర్తింపు కార్డుల జారీలో జాప్యం చేయరాదు

- జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి
- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 194 ఆర్జీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సీనియర్ సిటీజన్ గుర్తింపు కార్డుల జారీలో జాప్యం చేయరాదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి కమీషనర్ ఇలంబర్తి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలకు అప్పటికప్పుడు పరిష్కారం దిశగా సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. సీనియర్ సిటిజన్ కార్డుల జారీలో జాప్యం చేయకుండా త్వరితగతిన కార్డులు జారీ చేయడంపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా విభాగాలకు సంబంధించిన ఆర్జీలను వేగవంతంగా పరిష్కరించడం పై దృష్టి సారించాలని తెలిపారు .జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 82 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 46, శానిటేషన్ విభాగానికి 5, ట్యాక్స్, హెల్త్ విభాగాలకు 4 చొప్పున, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు 3 చొప్పున, ఎఫ్.ఏ, ఎలక్ట్రికల్, ల్యాండ్ అక్విజిషన్, సిపిఆర్ఓ, యు.బి.డి విభాగాలకు 2 చొప్పున, హౌసింగ్ విభాగానికి ఒక ఫిర్యాదు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 6 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 112 అర్జీలు అందాయని, అందులో కూకట్ పల్లి జోన్ లో 51, ఎల్బీనగర్ 13, శేరిలింగంపల్లి జోన్ 12, సికింద్రాబాద్ జోన్ లో 27, చార్మినార్ జోన్ లో 8, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు శివ కుమార్ నాయుడు, గీతా రాధిక, పంకజ, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి రావు,సి సి పి శ్రీనివాస్,, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, అడిషనల్ సి.సి.పి లు ప్రదీప్, గంగాధర్, వెంకన్న,రంజిత్ కుమార్,వాటర్ వర్క్స జోనల్ మేనేజర్ సాయి రమణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్, యు బి డీ డైరెక్టర్ వేంకటేశ్వర రావు, యు సి డీ పీ డి దేవేందర్ రెడ్డి, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, జె.సి రెవెన్యూ మహేష్ కులకర్ణి, డిప్యూటీ సీఈ పనసారెడ్డి ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, తదితరులు పాల్గొన్నారు..



# జగదీశ్వర్ గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# చికెన్, గుడ్లు తినడం ఆరోగ్యానికి మంచిది






కొండాపూర్,మేజర్ న్యూస్ : బర్డ్ ఫ్లూ (పక్షుల జ్వరం) పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు సోమవారం చందానగర్ బిస్మిల్లా చికేన్ సేంటర్ వద్ద వేంకటేశ్వర హచరిస్ ఆధ్వర్యంలో వెన్ కాబ్ చికేన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించారు. ప్రజలకు బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి వివరిస్తు, ఉచితంగా చికెన్ పంపిణీ చేశారు. ఫ్రైడ్ చికేన్, గుడ్లు తిసుకోవాడనికి ప్రజలు బారులు తిరారు. బర్డ్ ఫ్లూ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. చికెన్ సరిగ్గా వండి తినడం సురక్షితమైనదని, చికెన్,గుడ్లు తినడం వలన ఎటువంటి ప్రమాదం ఉండదని వేంకటేశ్వర హచరిస్ వేంకాబ్ నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో భయాన్ని పోగొట్టడానికి,చికెన్ అమ్మకాలను పెంచడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమీషనర్‌గా డి. జోయల్ డేవిస్ సోమవారం తన కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ట్రాఫిక్ ఉన్నతాధికారులు,ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు మర్యాద పూర్వకంగా జాయింట్ కమీషనర్‌నుకల్సి పుష్పగుచ్చం అందజేసి,శుభకాంక్షలు తెలియజేశారు.

# గ్రామస్థాయికి విశ్వహిందూ పరిషత్..!

- బలం పెరిగితేనే మతమార్పిడికి అడ్డుకట్ట
- కుటుంబ విలువలు పరిరక్షించాలి
- హిందూ జనాభాను పెంచాలి
- తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు పెద్దపీట వేయాలి
- మత మార్పిడి, లవ్ జిహాద్ అంశాలను ప్రతి ఒక్కరూ అవగాహన పరచుకోవాలి
- పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
- ముగిసిన కార్యవర్గ సమావేశాలు.. హాజరైన జాతీయ నాయకులు




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ధర్మరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ ను విస్తరించాలని ఆ సంస్థ పెద్దలు నిర్ణయించారు. గ్రామాలు, తండాలు, గిరి ప్రాంతాలలో కూడా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రచించాలని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఈనెల 22,23,24 తేదీలలో కొనసాగాయి. భాగ్యనగర్ శివారు ప్రాంతంలోని అన్నోజిగూడా లో గల రాష్ట్రీయ విద్యా కేంద్రం సమావేశాలకు వేదికైంది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ అఖిలభారత సంఘటన సహ కార్యదర్శి వినాయకరావు దేశ్ పాండే, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ , దక్షిణ భారత సంఘటన కార్యదర్శి స్థాను మలయన్, భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల్ల సత్యం , భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, మార్గదర్శనం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ మూర్తి గారి అధ్యక్షతన కొనసాగిన సమావేశాలను రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో విశ్వహిందూ పరిషత్ బలం పెరిగితే మతమార్పిడి ఆగిపోతుందని చెప్పారు. హిందూ సమాజంపై విద్వేషపూరిత కుట్రలు కొనసాగుతున్న ఈ సందర్భంలో, వాటిని తిప్పికొట్టేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. హిందూ సమాజాన్ని జాగృాఎతం చేసి, కుటుంబ విలువలను పరిరక్షించాలని వివరించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లల అలవాట్లు, వ్యవహారంపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. ప్రతి హిందూ కుటుంబంలో జనాభా పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జనాభా తగ్గితే ఎదురయ్యే సమస్యలు, ప్రమాదాలపై వివరించారు. పర్యావరణ పరిరక్షణకు కృాఎషి చేయాలన్నారు. కులాల మధ్య అంతరాలను చెడిపేసి, సామాజిక సమరసతను కాపాడాలన్నారు. ప్రతి వ్యక్తిలో భారతీయత, స్వదేశీ భావజాలం కలిగి ఉండాలన్నారు. ప్రతి హిందువు చైతన్యవంతమై మతమార్పిడి, లవ్ జిహాద్ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని నాయకులు అభిప్రాయపడ్డారు. మూడు రోజులపాటు కొనసాగిన పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు రాష్ట్రంలోని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఆ పై స్థాయి బాధ్యతగల కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ గతమైన వ్యవహారాలపై చర్చించారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు బండారి రమేష్, పండరినాథ్, డాక్టర్ సునీత రెడ్డి, డాక్టర్ రామ్ సింగ్, భాస్కర్ రావు, సహ కార్య దర్శి తోట భాను ప్రసాద్, వెంకటేశ్వర రాజు, రమేష్, పగుడాకుల బాలస్వామి, కుమారస్వామి, శివ రాములు , పద్మశ్రీ, వాణి సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్న దానికంటే అధికంగా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా చూడాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రానున్న రోజుల్లో వేసవిలో ఏండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు వడదెబ్బబారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏండల తీవ్రత,జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని,రానున్న వేసవిలో కార్మికులు,ప్రజలు ఉష్ణోగ్రతలవల్ల ఇబ్బందులకు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేబర్ అడ్డాలు,పని ప్రదేశాలను గుర్తించి తాగునీరు అందుబాటులో ఉంచాలని,అన్ని బస్తీ,పి.హెచ్.సి. ,సి.హెచ్.సి.లలో అనుకున్న దానికంటే 200 శాతం అధికంగా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను నిల్ల ఉండేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికానిని ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో,అంగన్వాడి కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్. ద్రావణం అందించాలని పి.హెచ్.సి.ల వారిగా కనస్ట్రక్షన్ సైట్లను గుర్తించాలని ఆయన సూచించారు. ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ వసతి గృహాల్లో ఏండ తీవ్రతపై అవగాహన కల్పించాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందించాలన్నారు. ప్రజలు ద్రవ పదార్థాలు ఏక్కువగా తీసకోవాలని,ఆరోగ్య సిబది ఏప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని,అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు కదిరవన్ పలాని,డా.జి.ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ.ఈ. వెంకటాచారి, ఎల్.డి.ఎం. సుబ్రమణ్యం,జిల్లా పరిశ్రమ కేంద్రం జి.ఎం. పవన్కుమార్,జిల్లా వైద్యాధికారి డా. జె.వెంకటి, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ,ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ రమేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమయ పాలనను పాటించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఉద్యోగులు కార్యాలయ విధులకు హాజరు కావాలని,సమయ పాలనను పాటించని ఉద్యోగులపై చర్యలు తప్పవని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణికి జంట నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి 386 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే వాటికి తగిన పరిష్కారం ఏయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని శాఖలకు చెందిన ఉద్యో గులు ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి కార్యాలయానికి చేరుకోవాలని, ఉద్యోగులు సరైన సమయానికి విధులకు హాజరు అవుతున్నారా లేదా పర్యవేక్షించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కార్యాలయాలకు తానుకూడ ఆకస్మికంగా తచచసస్తానని, కార్యాలయ పని వేళల్లో విధుల్లో లేని సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని,డా. జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ.ఈ. వెంకటాచారి,జిల్లా పరిశ్రమ కేంద్రం జి.ఎం. పవన్కుమార్,జిల్లా వైద్యాధికారి డా. జె.వెంకటి, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ,ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ రమేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కుటుంబం,దేశాభివృద్ధికిక మహిళా సాధికారత ఎంతో అవసరమని,మహిళలు ఆర్థికంగా ఏదిగినప్పుడే,దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి,24వ తేదినుంచి 28వ తేదివరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సాధికారత పోస్టర్ను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబం,దేశం అభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరమని, ఆర్థిక ప్రగతి కనబడాలంటే ప్రతి ఒక్కరు పొదుపును అలవర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు కదిరవన్ పలాని,డా.జి.ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ.ఈ. వెంకటాచారి, ఎల్.డి.ఎం. సుబ్రమణ్యం,జిల్లా పరిశ్రమ కేంద్రం జి.ఎం. పవన్కుమార్,జిల్లా వైద్యాధికారి డా. జె.వెంకటి, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ,ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ రమేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆకట్టుకున్న శివ మహిమలు ప్రవచనం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం – శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వైదేహినగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిం చిన శివ మహిమలు ప్రవచనం ఆహుతులను ఆకట్టుకుంది. మహా శివరాత్రి సందర్భంగా రెండు రోజుల ప్రవచన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ మతి జయ శ్రీ చేసిన శివ మహిమలు ప్రవచనం ఆద్యంతం అద్భుతంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

## మానవ హక్కుల సంఘంలో తెలంగాణ వాసి డా. ఎ.ఎస్ శ్రీనివాస్కు జాతీయ స్థాయిలో గుర్తింపు

### జాతీయ సంయుక్త కార్యదర్శిగా నియామకం

### మానవ హక్కుల విషయంలో నిజాయితీగా పనిచేస్తా : డా. ఏ.ఎస్ శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃహ్యూమన్ రైట్స్ ఫౌండేషన్లో జిల్లా పదవులు, రాష్ట్ర పదవులలో సేవలందించిన డాక్టర్ ఏ. ఎస్ శ్రీనివాస్ కు ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డా. బొడ్డపాటి దాసు జాతీయ స్థాయిలో గుర్తింపు నిస్తు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా దాసుకు కృతజ్ఞతలు తెలియజేస్తు ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందని మానవ హక్కుల విషయంలో ప్రతి ఒక్కరికి అవగాహన కలుగజేయడం కోసం రాష్ట్రాల వ్యాప్తంగా పర్యటిస్తానని, పదవికి న్యాయం చేస్తు నిజాయితీగా పని చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. స్కూల్ పిల్లల స్థాయి నుంచి ప్రతి ఒక్కరికి చట్టాలపై, హక్కులపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరచవలసిన అవసరం ఉందన్నారు. సులభ వాయిదాలను అనుసరించి ఎంతో మంది నష్టపోతున్నారని అంతేకాకుండా ఆహార కల్తీలు నివారించడానికి సభ్యులందరు కలిసి కట్టుగా పని చేయాలని, బాల్య వివాహాలకు చదువే ఆయుధం కావాలని, ఆన్లైన్ మోసాలపై అవగాహన ఏర్పరుచుకోవాలని, కార్మిక చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏ. ఎస్ శ్రీనివాస్ ఉద్బోదించారు. ఈ సమావేశంలో ప్రముఖ రియల్టర్ మైస శ్రీనివాస్, ఉట్ల సునీత, లక్ష్మి, రమణ, రవి, క్రిష్టఫర్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.